కర్నూలు | నంద్యాల
వార్త
3 డిసెంబరు 2022 శనివారం పేజీలు 4

# కామాక్షి సిల్క్ శారీస్ షోరూమును ప్రారంభించిన టీజీ



**కర్నూలు, డిసెంబరు 2, ప్రభాతవార్త :** నగరంలోని నెహ్రూ రోడ్ లో ఏర్పాటుచేసిన కామాక్షి సిల్క్ శారీస్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి హాజరైన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌కు షో రూమ్ నిర్వాహకులు, ఘనంగా స్వాగతం పలికారు. కామాక్షి సిల్క్ సారీస్ షోరూమ్ ను ప్రారంభించిన అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ షోరూంను పరిశీలించారు .ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కార్పొరేట్ నగరాల స్థాయిలో బ్రాండెడ్ షోరూమ్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్రంలో కర్నూల్ నగరం వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతూ ఉండడం అభినందనీయమని వివరించారు. నగరంలో ఏర్పాటు చేసిన కామాక్షి సిల్క్ శారీస్ షోరూమ్ ప్రజల ఆదరణ పొంది మరిన్ని బ్రాంచ్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు .అనంతరం షోరూం నిర్వాహకులు వినోద్ కుమార్,జితేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజల అభిరుచులకు అనుగుణంగా కామాక్షి సిల్క్ సారీస్ లో మహిళలను ఆకట్టుకునే అన్ని రకాల కంచి పట్టుచీరలు లభిస్తాయని వివరించారు. మహిళలకు సంబంధించి అన్ని శుభకార్యాలకు అవసరమైన చీరలు అందుబాటు ధరల్లో తమ షోరూమ్ లో ఉన్నాయని నిర్వాహకులు చెప్పారు.

## పోలీస్ సమస్యల పరిష్కరమే ధ్యేయం.. : జిల్లా ఎస్పీ



**కర్నూలు క్రైమ్, డిసెంబర్, 02, ప్రభాతవార్త :** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోరకు శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలిస్ కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు.జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలసు సిబ్బంది మొత్తం 28 మంది హెల్త్ మెడికల్ సమస్యలు రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు.జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికొ భరోసా కల్పించారు. సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏఓ సురేష్ బాబు స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## భారత్ జట్టుకు ఎంపికైన.. ఆదోనికి చెందిన అంజలిశర్వాణి



**ఆదోనిలీగల్, డిశంబర్02, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణానికి చెందిన అంజలి శర్వాణి భారత మహిళా క్రికెట్ టీంకు ఎంపికయ్యింది. త్వరలో స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే 20-20 మ్యాచ్‌కు టీంలో చోటు దక్కించుకుంది.

2లో

# ఇది అభివృద్ధి 'పాదయాత్ర'..!

- రూ.10కోట్ల డోన్-గుత్తి డబుల్‌రోడ్ ప్రారంభం
- ఈ ఏడాదినుంచే బిసి గురుకులానికి శ్రీకారం
- తాత్కాలిక భవనాల్లో తరగతులు ప్రారంభం
- డోన్‌నుంచి జాతీయ రహదారివరకు కాలినడక
- 'గడప-గడప' కార్యక్రమంలో ఇంటింటికి బుగ్గన
- బుగ్గన వెంట దండులా.. వైఎస్ఆర్ అభిమానులు







డోన్ నియోజకవర్గంలో సరికొత్త ఒరవడితో రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి శ్రీకారం చుట్టిన 'అభివృద్ధి పాదయాత్ర' అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. కోట్లాదిరూపాయలు వెచ్చించి నిర్మించిన అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవాలను ఆయన పాదయాత్రద్వారానే ప్రారంభించే కార్యక్రమాన్ని నిరంతరం చేపడుతూనే ఉన్నారు. ప్రతి పర్యాయం కూడా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సమయంలో ఆ కాన్సెప్ట్‌ను ప్రజలకు వివరించే ఉద్దేశ్యంతో జరిగే ప్రారంభోత్సవాలన్నింటిని కలుపుతూ 3నుంచి 5 కిలోమీటర్ల మేరకు బుగ్గన పాదయాత్ర చేస్తూ అభివృద్ధిని వివరించడంతోపాటు ప్రజాప్రతినిదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సుదీర్ఘంగా సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి కూడా అక్కడికక్కడేవున్న అధికారులను, సంబందిత పిఎలను పురమాయిస్తూ పాదయాత్ర సాగుతుండటంతో బుగ్గన వెంట నడిచేందుకు, ఆయనతో మాట్లాడేందుకు అవకాశం వచ్చిందన్న అభిప్రాయాన్ని సైతం కార్యకర్తలు, నాయకులతోపాటు సామాన్యులనుంచి సైతం వస్తోందనడంలో సందేహంలేదు. దీంతో పాల్గొన్న అభిమానులు బుగ్గన వెంట నడుస్తూ, సెల్ఫీలు తిగుతూ హోరెత్తే నినాదాలు చేస్తూ ఎంతో ఉత్సాహభరితంగా పాదయాత్ర దండులో పాల్గొంటున్నారు.

2లో

### రూ.10కోట్లతో డోన్-గుత్తి క్రాస్‌వరకు డబుల్‌రోడ్:

పట్టణంలోని కొండపేట ఫ్లైఓవర్ బ్రిడ్జివద్దనుంచి 44వ నెంబర్ జాతీయ రహదారి గుత్తిక్రాస్ రోడ్‌వరకు రూ.10కోట్ల నిదులు వెచ్చించి నిర్మించిన డివైడర్‌తోకూడిన డబుల్‌రోడ్ పనులు పూర్తికావడంతో అమ్మహోటల్‌వద్ద రోడ్‌ను మంత్రి బుగ్గన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అక్కడినుంచి జూనియర్ కాలేజీ, డిగ్రీకాలేజీ, నూతన హాస్పిటల్ బిల్డింగ్స్ మీదుగా హోరెత్తే డిజె సిస్టమ్స్ పాటలమద్య అభిమానులు, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిదులతో కలసి బుగ్గన పాదయాత్ర ముమ్మరంగా సాగింది. అనేకమంద్రి సమస్యలను పాదయాత్రలోనూ విన్నవించుకుంటూ పరిష్కారాన్ని పొందారు. వందలాదిమంది పార్టీ అభిమానులు వైఎస్ఆర్ జెండాలను పట్టుకుని పాదయాత్రలో పాల్గొనగా టిఇ దినేష్‌గౌడ్ యూత్ సభ్యులు కదంతొక్కారు.

**డోన్, ప్రభాతవార్త :**

## వైసీపి పట్టణ అద్యక్షుడు నన్ను .. శారీరకంగా హింసించాడు.!

:ఘుగిగ్గ్లాక్చీబ్స..!



**ఆదోని . డిసెంబర్ 2, ప్రభాతవార్త;** అధికార పార్టీకి చెందిన వైసీపి పట్టణ అద్యక్షుడు నన్ను వాడుకుని , నా ఆస్తీ లాక్కునాడని ఓ యువతి ఆదోని మూడవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది . వివరాల్లోకి వెలితే బాదితుల మాటల్లో ఆదోని పట్టణానికి చెందిన వినిత రాణి గత కోన్ని నెలలుగా అధికార పార్టీకి చెందిన వైసీపి నాయకుడు పట్టణ అద్యక్షుడు అయినటువంటి దేవా నీకు అండగా ఉంటాను నీ జీవితం సెటిల్ చేస్తాను నిన్ను మహారాణిలా ఉంచుతానని నమ్మబలికి . నన్ను మాన సికంగా శారీరంగా హింసించి కోట్ల విలువ చేసే నా ఆస్తీ మొత్తం లాక్కుని నన్ను వదిలేసాడని తెలిపింది . కాగితాలలో సంతకాలు పెట్టమని అంటే . నేనెందుకు సంతకాలు పెట్టాలి అంటే నా మీద నమ్మకంలేదా నువ్వు సంతకం పెట్టు నిన్ను ఓ స్థాయికి తీసుకుని వెలతానని నిమ్మించి నట్టేటముంచాడు . ఇప్పుడు అడిగితే నువ్వు ఎవరో నాకు తెలీదు ఏం చేసుకుంటావో చేస్కో , ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అదికార పార్టీ మాదే బయటకు పోల్లిందనుకో నీ అంతు చూస్తానంటు బెదిరించాడని వినితా రాణి ఆవేదన చెందింది . ఏం చేయాలో తెలిక ఏవరికి చెప్పుకోవాలో తెలిక నాకు న్యాయం చేయండని పోలీసులను ఆశ్రయించి మూడవ పట్టణ పోలీసు స్టేషన్ ఆదోని వైసీపి పట్టణ అద్యక్షుడు దేవాపై సాయంత్రం 7 గంటల పై ప్రాంతంలో ఫిర్యాదు చేసానని తెలిపింది . ఇదిలా ఉండగా ఓ యువతి అధికార పార్టీకి చెందిన వైసీపి పట్టణ అద్యక్షుడు , నాయకుడిపై ఇలాంటి ఆరోపణలు ఎదురైయ్యే సరకి విపక్ష , మరియు నెటిజన్ల సోషల్ మీడియాలో నెట్టింట్ల ఆదోనిలో త్రీవ్ర చర్చనీయాంశంగా మారింది?

## కానిస్టేబుల్ రామకృష్ణ ఆత్మహత్య..!



**నంద్యాల క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విదులు నిర్వహిసు _న్న కానిస్టేబుల్ రామకృష్ణ (35) అనే పోలీస్ అదే పోలీస్‌స్టేషన్‌లోని పైనున్న విశ్రాంతి గదిలో ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తోటి కానిస్టేబుల్ విశ్రాంతిగదిని చూశారు. ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనను చూసిన పోలీసులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్థారణ చేశారు. కూతవేటు దూరంలో ఉన్న జిల్లా ఎస్పీకి సమాచారం అందడంతో ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డిలు ఆత్మహత్యకు పాల్పడిన స్థలానికి చేరుకొని విచారణ చేశారు. మృతుడు రామకృష్ణ సూసైడ్‌నోట్ ఫోన్‌విడియోకాల్‌లో మాట్లాడినట్లు పోలీసుల సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల మూడవ పట్టణ పోలీసులు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### కానిస్టేబుల్ ఆత్మహత్యపై డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి వివరణ :



**నంద్యాల క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** క్రమశిక్షణగా విధులు నిర్వహించే కానిస్ట్ బుల్ రామకృష్ణ ఆత్మహత్య బాధకరమని అత్మహత్యకు గల కారణాలు విచారిస్తున్నామని నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరు దరా ృప్తు చేపట్టి కారణాలు తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతానికి ఎలాంటి పనివత్తిడి గానీ, ఇబ్బందులకు గురిచేయడం వంటివి జరగలేదని తెలిపారు. రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అదేశాల మేరకు సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆత్మహత్యకు గల కారణాలు ఏమైఉంటుందని విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని డిఎస్పీ తెలిపారు.

## మరో డ్రామాకు తెరలేపిన.. వైసిపి ఎమ్మెల్యేలు,నాయకులు

- అధికారంలో ఉండి మీరు గర్జనలు చేయడం ఏమిటి..?
- టిడిపి మాజీ ఇంచార్జ్,రాష్ట్ర మాజీ ఫుడ్ కమీషన్ మెంబర్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని, డిసెంబరు 2, ప్రభాతవార్త :** వైసిపి ఎమ్మెల్యేలు,నాయకులు మరో డ్రామాకు తెరలేపారని టిడిపి మాజీ ఇంచార్జ్,రాష్ట్ర మాజీ ఫుడ్ కమీషన్ మెంబర్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మీరు అధికారంలో ఉండి మీరు గర్జనలు చేయడం ఏమిటని ప్రతిపక్షాలు, విపక్షాలు చేస్తే సరి కానీ అధికార పక్షం చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. హైకోర్టు పెట్టాల్సింది మీరే.. తరలించాల్సింది మీరే కాదంటారా..?అని ప్రశ్నించారు. సీమలో పెండింగ్ ప్రాజెక్టుల కోసం..సిద్దేశ్వరం గుండ్రేవుల పెట్నీ కోట రిజర్వాయర్ కోసం సీమ గర్జన ఉండదని..సీమలో వలసలు,కరువుల నివారణకు సీమ గర్జన ఉండదు..సీమలో రైతుల నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆపటానికి సీమ గర్జన ఉండదని..మా హక్కు శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం సీమలో రాజధాని కోసం సీమగర్జన ఉండదని..విశ్వ విద్యాలయాలు సీమ నుండి తరలిపోతున్నా సీమ గర్జన ఉండదు..విభజన చట్టంలో ఉన్న రైల్వేజోన్ గుంతకల్లుకి,కడపకు ఉక్కు పరిశ్రమ కోసం సీమగర్జన ఉండదు..అన్నమయ్య ప్రాజెక్టు తెగి 79మంది చనిపోతే సీమ గర్జన ఉండదని..సీమలో పరిశ్రమలు పెట్టాలని ఉద్యోగాలు కల్పించాలని సీమగర్జన ఉండదని..సీమలో రోడ్లు సరిగా లేక ఏపిఎస్ఆర్టీసి వారు బస్సులు నిలిపివేస్తే సీమగర్జన ఉండదని ఆమె మండిపడ్డారు. సీమ జిల్లాల్లో ఎంతోమంది రైతులు పత్తి విత్తనాలతో మోసపోయారని,పంటలు సరిగా పండక,గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారని అలాగే రైతు కూలీలు పనులు లేక వలసపోతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రాయలసీమ వైసిపి ముఖ్య నాయకులు,ఎమ్మెల్యేలు అందరు కూడా రాయలసీమ అభివృద్ధికై పాటుపడితే బాగుంటుందని ఆమె హితవుపలికారు. లేకపోతే సీమ ప్రజలే మీపై తిరుగుబాటు చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం..!

- పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

**దేవనకొండ, డిసెంబరు 2, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని అలారుదిన్నె గ్రామంలో జరిగింది. ముందుగా మంత్రి గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న సచివాలయ సేవల గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ప్రాధాన్యత భవనాలైన సచివాలయం,వైసిపి హెల్త్ క్లినిక్,రైతుభరోసా కేంద్రం నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వార ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. ప్రతిఒక్క ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారితనంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మంత్రి గ్రామంలో ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వారి ఇంటికి చేకూరుస్తున్న లబ్ధి గురించి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే వారి వివరాలు సేకరించి పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు,వాలంటరీలు, సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామంలో పర్యటిస్తుండగా గ్రామస్తులు తాగునీరు,సిసిరోడ్లు,డ్రైనేజీ సమస్య ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి జయరాం సిసిరోడ్లు,డ్రైనేజీ కోసం అలారుదిన్నె గ్రామానికి రూ.15లక్షలు మంజూరు చేశారని వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు,గుమ్మనూరు నారాయణస్వామి,ఎంపిడిఓ గౌరిదేవి,వ్యవసాయాధికారి సురేష్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మురళీమోహన్,ఎస్ఐ భూపాలుడు,ఏపిఓ కృష్ణమూర్తి, ఏపిఎం రమేష్,జడ్‌పిటిసి కిట్టు,ఎంపిపి భర్త ఉలుముంబా,సర్పంచ్ మల్లయ్య, ఎంపిటిసి లక్ష్మీదేవి, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,మండల వైసిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి,నారాయణరెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి,నిజాల్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి,మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి,రామచంద్ర,రాజన్న,చంద్రన్న,రామాంజనేయులు,లక్ష్మన్న,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సాగులో ఒకరు.. అడంగల్‌లో మరొకరు..!

- రైతు సొంత పొలం వేరే వ్యక్తి పేరుతో ఆన్‌లైన్..
- రెవిన్యూ అధికారులను ఆశ్రయించిన రైతులు..



**కోసిగి, డిసెంబరు 2, ప్రభాతవార్త.** తండ్రి నుండి వారసత్వంగా సంక్రమించిన పొలంలో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పశువుల వెంకటేశ్ పొలంను అడంగల్ ఆన్‌లైన్‌లో మరొకరు పేరుతో ఉండడంతో రైతు బావురమన్న సంఘటన కోసిగి మండలంలో చోటు చేసుకుంది.. వివరాలను పరిశీలిస్తే.. మండల పరిధిలోని నేలకోసిగి గ్రామానికి చెందిన పశువుల తిమ్మప్ప అనేరైతు కోసిగి గ్రామానికి చెందిన బొట్ల నీలకంఠ అనే వ్యక్తి నుండి వందగల్లు గ్రామ పరిధిలోని సర్వే నెం.400లో గల 5 ఎకరాల పొలంను 1984లో కొనుగోలు చేసుకున్నాడు..అప్పటి నుండి తిమ్మప్ప తన కుమారులతో కలసి పొలంను సాగు చేసుకుంటున్నారు..కాగా పశువుల తిమ్మప్ప మరణించిన తరువాత అతని కుమారుడు పశువుల వెంకటేశ్ ఈ పొలంను వారసత్వంగా తీసుకుని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు..కాగా తాను సాగు చేసుకుంటున్న ఈ భూమిని భూ సర్వేలో భాగంగా ఆన్‌లైన్ అడంగల్‌ను మీ సేవ ద్వారా తన పొలం వివరాలను తీసుకోవడం జరిగిందని, అందులో తాను సాగు చేసుకుంటున్న 5 ఎకరాల భూమిలో 2.99 ఎకరాల భూమిని కోసిగికి చెందిన ఉప్పర పెద్ద తిమ్మప్ప పేరు మీదకు మారినట్లు గుర్తించడం జరిగింది...కానీ ఈ పొలంలో తాను కొన్ని ఏళ్ల నుండి సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని అంతేకాక ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం తనకు రాకుండా ఉప్పర పెద్ద తిమ్మప్ప ఖాతాకే వెళ్తుందన్నారు.దీంతో తాను ఆందోళన చెంది రెవిన్యూ అధికారులను ఆశ్రయించడం జరిగి ందని, కానీ ఇంత వరకు తనకు న్యాయం జరగలే దని వాపోయారు..ఈ విషయాన్ని కోసిగిలోని ఉప్పర పెద్ద తిమ్మప్పకు తెలుపడం జరిగిందని తన పొలంలోని 2.99 ఎకరాలు తప్పుగా ఆన్‌లైన్‌లో నమోదైనట్లు దీనిని సరి చేయాలని తిమ్మప్పకు తెలిపామన్నారు..అంతేకాక ఈ విషయాన్ని రెవిన్యూ అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లామన్నారు.. అయితే ఇది తమదే నంటూ తన బంధువులలో ఒకరు పెద్ద తిమ్మప్పను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలిపారు.. ఈ భూమి నాదే నంటూ, ఆన్‌లైన్‌లో పేరు ఎవరిది ఉంటే వారికే చెల్లుతుందని, మీరేమి చేసుకుంటారో చేసుకోండని తమను బెదిరిస్తున్నట్లు బాదితుడు వెంకటేశ్ తెలిపారు.. కాగా ఈ విషయాన్ని శుక్రవారం స్థానిక తహశీల్దార్‌కు కూడా వివరించడం జరిగిందన్నారు.. తమకు న్యాయం చేయాలని అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.. సాగులో ఉంటున్న రైతు పొలంను మరొకరు పేరుపైకి మార్చడంలో ప్రమేయం ఎవరిది.. రెవిన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యమా.. లేక కిందిస్థాయి ఉద్యోగుల నిర్వాకమా అనేది తెలియాల్సి ఉంది..

**తహశీల్దార్ వివరణ:** సాగులో ఉంటున్న రైతు పొలం మరొకరి పేరుపై ఆన్‌లైన్ అడంగల్‌లో నమోదైన విషయాన్ని తహశీల్దార్ రుద్రగౌడ్ దృష్టికి విలేకర్లు తీసుకెళ్లడం జరిగింది.. ఈ విషయంపై ఆయన వివరణ ఇస్తూ సాగులో ఉంటున్న రైతు పొలం మరొకరు పేరుతో ఆన్‌లైన్ అడంగల్‌లో నమోదై ఉండరాదని, అయితే తనకు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి తప్పకుండా సొంత భూమి రైతుకు న్యాయం జరిగేలా పరిశీలిస్తామన్నారు..

## ' కోట్ల' దిగజారి మాట్లాడటం తగదు

: కోట్లపై ఘాటు వ్యాఖ్యలు చేసిన వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు బి.వై. రామయ్య
: 5న రాయలసిమ గర్జన, 7న జయహో బిసి మహాసభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**కర్నూలు, డిసెంబరు 2, ప్రభాతవార్త :** మాజీ కేంద్ర రైల్వే సహాయ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి రాజకీయాల కోసం దిగజారి మాట్లాడటం తగదని వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై. రామయ్య సూచించారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.వై. రామయ్య మాట్లాడుతూ జిల్లాలో విలువలతో రాజకీయాలు చేస్తారనే కోట్ల కుటుంబంపై ప్రజల్లో మంచి అభిప్రాయం, గౌరవం ఉండేదని, కానీ మోసం, వెన్నుపోటు, దగ రాజకీయాలకు కేరాఫ్ అయిన తెలుగుదేశం పార్టీలో ఎప్పుడైతే కోట్ల కుటుంబం చేరిందో అప్పటి నుంచి దిగజారుడు రాజకీయాలు మొదలెట్టారని మండిపడ్డారు. చంద్రబాబు లాగే కోట్ల అబద్ధాలు చెప్పడం బాగా నేర్చుకున్నారని ఎద్దేవా చేశారు. కోట్ల విజయభాస్కరరెడ్డి ఎప్పుడూ కూడా ఇలా దిగజారి మాట్లాడలేదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి పదవిలో ఉండి ఉమ్మడి జిల్లాకు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. కోట్ల కుటుంబం జిల్లాకు కె.సి. కెనాల్ తప్ప చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల ముందు టిడిపి తూతూమంత్రంగా గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులకు జిఓలు ఇచ్చి నిధులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైయస్ఆర్ సిపి వచ్చాకే వాటికి మహర్దశ లభించిందన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, నోరు మూసుకోకపోతే గుట్టు విప్పాతామంటూ హెచ్చరించారు. సమావేశంలో వైయస్ఆర్ సిపి నగర అధ్యక్షురాలు సితర సత్యనారాయణమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్. మద్దయ్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలలోకి పోలేని.. సి.యం.పాలన ఏమి చేస్తాడు

**నందికొట్కూరు, నవంబర్ 2, ప్రభాతవార్త:** మేడున్నర ఏళ్ళుగా ప్రజలలోకి పోలేని సి.యం. పాలన ఏమి చేస్తాడు వ్యవస్థలన్ని నాశనమయ్యాయని అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని నంద్యాల పార్లమెంట్ టి.డి.పి. అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ ఆదేశాల మేరకు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అని చేపట్టిన కార్యక్రమం సంధర్భంగా గౌరు ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, పటేల్ విగ్రహాలకు పూల మాలలు వేసి 20వ వార్డులో ఇంటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమైందని, ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, కరెంటు చార్జీలు, ఆర్టీసీ బస్ చార్జీలు, పెట్రోలు, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే జగన్ పోవాలి చంద్రబాబు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఇదేమి కర్మ కార్యాక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టి.డి.పి. అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి గిరీశ్వర్‌రెడ్డి, పట్టణ టి.డి.పి. అధక్యక్షులు బాస్కర్‌రెడ్డి, ఐటిడిపి అధ్యక్షులు ముర్తుజావలి, మండల కన్వీనర్లు కాతారమేష్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్ అహమ్మద్, తెలుగు యువత నాయకులు విజయ్ యాదవ్, మద్దిలేటి, రవీంద్రారెడ్డి, లీగల్ సెల్ నాయకుడు జాకీర్‌హుశ్శేన్, మాజీ సర్పంచ్ కలీలుల్లాబేగ్, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, జయాకర్,శ్రీనువాసులు, కళాకర్, నిమ్మకాయల రాజన్న,గిరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇది అభివృద్ధి 'పాదయాత్ర'..!

(మొదటి పేజీ తరువాయి)

**రూ.36కోట్ల బిసి గురుకులం ఈ ఏడాదినుంచే:** క్యాబినెట్ ఆమోదంతో గత వేసవి మాసంలో మంజూరు చేసిన బిసి గురుకులం పాఠశాలను తాత్కాలిక భవనాల్లో ఈ ఏడాదినుంచే మంత్రి బుగ్గన తాత్కాలిక భవనాల్లో ప్రారంభించారు. రుద్రాక్షగుట్టలో రూ.36కోట్లతో గురుకుల పాఠశాల భవనాల నిర్మాణంతోపాటు బోధన, బోధనేతల స్టాఫ్‌ను సైతం ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే భవనాల నిర్మాణం ఇంకా కొనసాగు తుండగానే స్టాఫ్‌నుకూడా మంజూరుచేసి ఈ ఏడాదినుంచే అడ్మిషన్లు తీసుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్దవున్న అభ్యుదయ కాలేజీలో తాత్కాలికంగా బిసి గురుకులాన్ని మంత్రి బుగ్గన ప్రారంభించారు. అనంతరం పిల్లలతో మాటమంతీ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు అవసరమైన పాఠశాల ఇకమీదట డోన్‌లో ప్రారంభమవుతుండటంతో ఎలా వుందని పిల్లల తల్లిదండ్రులతో బుగ్గన మాట్లాడించారు.

**గడప గడపలో బుగ్గన:** పట్టణంలోని 2,3,10వ వార్డుల్లో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న బుగ్గన ఇంటింటికి వెళ్లి సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లతో కలసి ఆ ఇంటికి వచ్చిన ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను అందజేసి ఏ మేరకు లబ్దిపొందారో వివరించారు. కొత్తపేటలో ఎస్టి వీదిలో ఆయా వార్డుల కౌన్సిలర్లు పూజారి వెంకటేశ్వరమ్మ, చలం, కుల్లాయిలతో పాటు 17వ వార్డులోని చిగురమానుపేట రైల్వే ఏరియాలో మున్సిపల్ కౌన్సిలర్ నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన గడప గడప కార్యక్రమంలో బుగ్గన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల పథకాలగురించి లబ్దిపొందిన విషయాన్ని ప్రస్తావించగా ఒక్కచోటమాత్రం నీటిసమస్యగురించి విన్నవించుకున్నారు. రైల్వే ఏరియాలో వాలంటీర్ బాషా ఆధ్వర్యంలో ఇంటికి వచ్చిన బుగ్గనను పూలమాలలతో సత్కరించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. పాదయాత్రకు వచ్చిన బుగ్గనకు కొండపేటలో ఈడిగ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ టిఇ కేశవయ్యగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్‌లు టిఇ దినేష్‌గౌడ్, నాగేంద్ర, కటిక వేణు, బుర్రు శ్రీధర్, అశోక్, సాదిక్‌అహ్మద్, ఇంతియాజ్ కాలేసా, బోయ సుమలత సురేష్, విమల, కురుకుంద హరిప్రకాష్, పోస్ట్ ప్రసాద్, మురళిరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకగా కార్యక్రమంలో ఎపి మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామచంద్రుడు, మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున రెడ్డి, బొబ్బల శివరామిరెడ్డి, న్యాయవాది శీలం భాస్కర్‌నాయుడు, నరశింహుడు, పాలుట్ల రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## ఎఆర్ అడిషనల్ ఎస్పీగా జి చంద్రబాబు



**నంద్యాల క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎర్‌ఆర్ విభాగ అడిషనల్ ఎస్పీ జి చంద్రబాబు శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ముందుగా చంద్రబాబు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఐపిఎస్‌ను జిల్లా ఎస్పీ కార్యాలయం నందు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. చంద్రబాబు పోలీస్‌శాఖలో ఎఆర్‌ఎస్‌ఐ గుంటూరు రేంజ్ నందు మొదటిగా విధులు నిర్వహించారు. ఇంటలిజెన్సీ సెక్యూరిటివింగ్‌లో ఎపీ సిఎం నుంచి పిఎస్‌ఓగా, ఎపీహెచ్‌ఎంగా విధులు నిర్వహించారు. ఎస్పీజి, ఇండోర్ గ్రేహౌండ్స్ మొదలైన ప్రత్యేక శిక్షణలు పొందాడు. ఆర్‌ఐ, డిఎఆర్ గుంటూరు, ఆర్‌ఐ అడ్మిన్ విఎస్‌పి సిటిలో పనిచేశారు. అటుతరువాత డిఎస్పీగా పదోన్నతిపొంది గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. హోంగార్డు డిఎస్పీగా విశాఖజోన్‌లో పనిచేశారు. విధి నిర్వహణలో మంచిపనితీరు కనబరిచినందుకు ఎపీ పోలీస్‌సేవా పథకం లభించింది. డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

## భారత్ జట్టుకు ఎంపికైన ఆదోనికి చెందిన అంజలిశర్వాణి

**(మొదటి పేజీ తరువాయి)** మిల్టన్ స్కూల్‌లో విద్యనభ్యసించి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పులికొండ వెంకటేష్ ఆధ్వర్యంలో క్రికెట్ మెళుకువలు నేర్చుకుని అంచెలంచెలుగా ఎదిగి ఇండియా టీంకు ఎంపిక కావడం ఆదోని పట్టణానికే గర్వకారణమని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. తండ్రి రమణారావు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కాగా, తల్లి గృహిణిగా ఉన్నారు. కూతురు ఎదుగుదల నేటి బాలికలకు ఆదర్శనీయమని కొనియాడారు.

**– హర్షం వ్యక్తం చేసిన క్రికెట్ అసోసియేషన్**

ఆదోని పట్టణానికి చెందిన అంజలి శర్వాణి జాతీయ క్రికెట్ క్రీడాకారిణిగా ఎంపిక కావడం హ ర్షణీయమని ఆదోని క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేష్, ఉపాధ్యక్షులు భూపాల్‌చౌదరి, ముజీబ్‌అహ్మద్, మల్లప్ప, సెక్రటరీ పులికొండ రంగస్వామి కొనియాడారు. త్వరలోనే అంజలి శర్వాణికి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలను, వ్యాపారులను ఇతర ప్రముఖులను భాగస్వామ్యం చేసి కనివిని ఎరుగని రీతిలో జాతీయ క్రీడాకారిణికి అభినందన సభ జరుగుతుందన్నారు. మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

## రైతుల భూములను రైతులకే తిరిగి ఇవ్వాలి

**ఆస్పరి,డిసెంబరు 2,ప్రభాతవార్త :** పరిశ్రమల పేరిట రైతుల ఇతినా ప్లాంటేషన్‌కు ఇచ్చిన రైతుల భూములను మంత్రి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆ భూములను రైతులకే తిరిగి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. 15ఏళ్ల కిందట ఆస్పరి,చిన్నహోతూరు గ్రామాల పొలాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఇతినా ప్లాంటేషన్ అధికారులు ఆయా గ్రామాల రైతుల నుంచి సుమారు 453ఎకరాలు భూసేకరణ చేపట్టగా అప్పటి నుంచి ఏ ఒక్క పరిశ్రమ కూడా నిర్మించకపోవడంతో రైతులకు న్యాయం జరిగేలా వారి భూములను వారికే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి విరుపాక్షి,పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి,పట్టణ సహాయ కార్యదర్శి చంద్రశేఖర్,సిపిఐ నాయకులు రంగన్న,రామచంద్ర,మూనెల, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులమంటూ ఇంట్లో దూరి చోరీ..

**ఆదోనిటౌన్, డిశంబర్02, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఎస్కేడీ కాలనీలో రెండో రోడ్డులో నివాసముంటున్న సరోజమ్మ అనే వృద్ధురాలి ఇంట్లో మున్సిపల్ ఉద్యోగులమంటూ ఇద్దరు వ్యక్తులు చోరీ చేసిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వృద్ధురాలు సరోజమ్మ పోలీసులకు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. సరోజమ్మ ఒంటరిగా ఉన్న సమయంలో ఇద్దరు వ్యక్తులు మున్సిపాలిటీలో ఉద్యోగులమని చెబుతూ ఇంటిలో కొలతలు వేయాలని, ఇల్లును చూపించాలని ఇంట్లోకి ప్రవేశించారు. ఒకరు ఆమెను ఏదో విషయంపై మాటల్లో పెట్టి మరొకరు లోపలికి దూరి బీరువాలో ఉన్న రూ.5 వేలు నగదు, బ్యాంకు లాకర్ రశీదు, కీస్ దొంగలించారు. అనంతరం ఆ వృద్ధురాలిని బెదిరించి ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు మంగళ సూత్రాన్ని దొంగలించి రెండు లేడీస్ వాచ్‌లు దొంగలించారని పోలీసులకు తెలియజేసింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## శిల్పా పాలనలో నియోజకవర్గానికి ఖర్మపట్టింది

– ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

**నంద్యాల, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రానికి పట్టిన జగనోరా వైరస్ వదిలించాలంటే టిడిపి వ్యాక్సిన్ వేయాల్సిందేనని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి అదిష్టానం ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మొదటిరోజు కార్యక్రమాన్ని పట్టణంలోని 6వ వార్డులో ఫరూక్, భూమా బ్రహ్మానందరెడ్డిలు నిర్వహించారు. స్థానిక వార్డు ప్రజలు నాయకులు వీరికి ఘనస్వాగతం పలికారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యే సోదరుడు లోకేష్‌బాబును చంపుతామని బేదిరిస్తున్నారని బెదిరింపులకు భయపడేవారు ఏవరు లేరని హెచ్చరించారు. నంద్యాల నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే అది టిడిపి హయాంలోనే అన్నారు. శిల్పా పాలనలో నియోజకవర్గానికి ఖర్మ పట్టిందని నంద్యాలకు ఇదేం ఖర్మ అని ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గంలోని ఏ సమస్య ఉన్నా టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ప్రజావ్యతిరేకతను మూట కట్టుకొని వైసీపీ సర్కార్ తర్వలోనే దిగిపోక తప్పదన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామిరెడ్డితోపాటు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దికెర కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి వాము దగ్ధం

**వెల్దుర్తి,డిసెంబర్2,ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోట గ్రామంలో శుక్రవారం ట్రాక్టర్‌లో తీసుకువస్తున్న వరిగడ్డి వాముకు విద్యుత్ తీగలు తగలడంతో ట్రాక్టర్‌లో ఉన్న వరిగడ్డి దగ్ధమైంది.ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ట్రాక్టర్ డ్రైవర్ గమనించి వేగంగా ఆ ట్రాక్టర్‌ను గ్రామంలో నుంచి బేతెంచర్ల రోడ్డుకు తీసుకెళ్లి అన్‌లోడ్ చేయడంతో ప్రాణపాయం తప్పింది.కాని రైతుకు మాత్రం దాదాపు రూ.15వేల రుపాయలు నష్టం వాటిల్లింది.వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన జీమాను పుల్లయ్య అనే రైతు పశుగ్రాసంను పాణ్యంలో కొనుగోలు చేసుకొని ట్రాక్టర్‌లో రామళ్లకోటకు తీసుకువస్తుండగా గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు ట్రాక్టర్ చేరుకోగానే కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్‌లో ఉన్న వరిగడ్డి వాముకు మంటలు వ్యాపించి ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఇలాంటి ప్రమాదాలు ఇప్పటివరకు దాదాపు 3 సార్లకు పైగా జరిగిందని,ఈ విషయంపై గ్రామస్తులు,రైతులు విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినను పట్టించుకోలేదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని వారు కోరుతున్నారు.

## ఘనంగా రామంజినేయ రథోత్సవం

– మారుమ్రోగిన రామానామస్మరణం

– అశేష భక్తుల నడుమ కదిలిన మహారథోత్సవం

**ఎమ్మిగనూరు క్రైం డిసెంబర్02 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లె గ్రామంలో సీతారామంజినేయ స్వామి రథోత్సవ వేడకులు ఘనంగా జరిగియి భక్త జన సంరక్షక నామస్మరణతో గ్రామంలో మారు మ్రోగింది. వేద పండితుల మంత్రోచ్చారణ..మంగళవాయిద్యాల నడుమ సాగిన శ్రీసీతారామంజినేయ స్వామి రథోత్సవం భక్తజన సంద్రంగా మారింది. అశేష భక్తుల హర్షధ్వానాల మధ్య జాతర సంబరం అంబరాన్నంటింది. శుక్రవారం సాయంత్రం 6గంటలకు మొదలైన మహా రథోత్సవంలో దాదాపు అధిక సంఖ్యల్లో భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో కొలువైన దేవాలయమూర్తులకు పురోహితులు విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పీఠంపై అధిష్టింపజేసి పూర్ణకుంభంతో స్వామికి నైవేద్యం సమర్పించి హోమం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని మహారథంపై అధిష్టింపజేసి హారతిపట్టారు. ఆ తర్వాత భక్తజనుల రామానామ స్మరణ నడుమ రథం కన్నులపండువగా ముందుకు కదిలింది. రథం లాగి స్వామి కృపకు పాత్రులయ్యేందుకు భక్తులు పోటీ పడ్డారు. అనంతరం మహారథాన్ని తిరిగి యథాస్థానానికి చేర్చారు. ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూల్లల నుండి భక్తులు తరలిరావడంతో పార్లపల్లె గ్రామంలో కిక్కిరిసి పోయింది. అంతేకాకుండా ఆలయ అర్చకులు విశేష పూజలు, గోరవయ్యల నృత్యాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి.అదేవిధంగా ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా రూరల్ పోలీస్‌లు ప్రత్యేక సిబ్బందితో ప్రశాంతముగా కార్యక్రమాని ముగించారు.

## "బైక్ ను ఢీకొన్న లారీ - వ్యక్తికి తీవ్ర గాయాలు"

– భార్య కూతురుతో ఆసుపత్రికి వస్తుండగా ఘటన

**కల్వటాల(కొలిమిగుండ్ల), డిసెంబరు 2, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల గ్రామానికి చెందిన మాదిగ పుల్లయ్య భార్య కూతురుతో కలిసి మోటార్‌సైకిల్‌పై కొలిమిగుండ్లకు వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని తీవ్ర గాయాలైన విషాదకర సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. లారీ వేగంగా ఢీకొనడంతో పుల్లయ్య ఎగిరి పడి తలకు బలమైన గాయాలై, తీవ్ర రక్తస్రావం అయ్యింది. అపస్మారక స్థితిలో పడివున్న పులయ్యను చికిత్స నిమిత్తం తాడిపత్రి అక్కడి నుండి అనంతపురం తరలించారు. పుల్లయ్య పరిస్థితి విషమంగానే వున్నట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పుల్లయ్య కూతురు చిన్నారికి కూడా గాయాలు కావడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్

– వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి

**బనగానపల్లెరూరల్,డిసెంబర్2,ప్రభాతవార్త:**

జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామాలలో ప్రతి ఇంటికి తాగునీటి కొళాయి ఏర్పాటు చేయడం జరిగిందని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి అన్నారు.బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామ సచివాలయం-2లో జరిగిన జలజీవన్ మిషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని,కాబట్టి ప్రజలందరూ పరిశుభ్రత పాటించి నీటిని పొదుపు చేయాలని సూచించారు.ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐఈసీ ఎక్స్పర్ట్ బాలయ్య,టీం లీడర్ వెంకటసుబ్బయ్య,సోషల్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పర్ట్ కృష్ణ,పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు,సర్పంచ్ కోనేటి సుమలత,ఉపసర్పంచ్ కె.శివకృష్ణ,ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు,సచివాలయ సిబ్బంది,మహిళా పోలీసులు,పుల్లారెడ్డి,వడ్డె వెంకటేష్,రాంబాబు,ప్రజలు పాల్గొన్నారు.

## చెరువులు నింపేదెన్నడు..

: మంత్రి బుగ్గనను ప్రశ్నించిన టిడిపి ఇన్‌చార్జి దర్మారం

: టిడిపి చేసినవి మీరు చేసినట్లు చెప్తున్నారంటూ విమర్శ

: దోచుకునేందుకు అనుచరులకు అనుమతిచ్చారంటూ ఆరోపణలు

: వైకాపా పాలనకు చరమగీతం పాడాలన్న టిడిపి రాష్ట్ర నేత వైఎన్ఆర్



**డోన్, డిసెంబరు 2, ప్రభాతవార్త :**

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినరోజునుంచి డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లోని చెరువులను నింపుతామంటూ పదేపదే ఊకదంపుడు ఉపన్యాసాలను ఇస్తున్నారని అయితే చెరువులు మాత్రం నింపేదెప్పుడని టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి ప్రశ్నించారు. ప్రతి మీటింగ్‌లోనూ మంత్రి ఇదే విషయాన్ని ప్రస్తావిస్తున్నారని ఆచరణలో మాత్రం లేదని ఆయన మంత్రిని సూటిగా కోరారు. రైతాంగానికి సంబందించిన చెరువులను నింపకుండా 'ఇదేం కర్మ రాష్ట్రానికి' అంటూ డోన్ నుంచి వెంకటాపురం తుమ్మలచెరువు వరకు తెలుగుతమ్ముళ్ళు పాదయాత్రతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. టిడిపి ఇన్‌చార్జి దర్మారం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణలు పాల్గొన్నారు. డోన్‌లోని పార్టీ కార్యాలయంనుంచి ప్రారంభమైన మోటార్‌బైక్స్ ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించిన అనంతరం కొత్తబస్టాండ్‌మీదుగా తారకరామానగర్ వరకు సాగింది. అక్కడినుంచి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో హైవే పై ఓవర్ బ్రిడ్జి, పేరంటాలమ్మగుడిమీదుగా వెంకటాపురం చెరువువరకు సాగింది. అక్కడ చెరువులోని నీటిని పరిశీలించిన అనంతరం సుబ్బారెడ్డి, వై నాగేశ్వరరావులు మాట్లాడారు. మంత్రి బుగ్గన చెరువులు నింపుతామని చెప్పి ఇప్పటికి మూడేళ్ల గడిచి పోయాయని ముఖ్యమంత్రి జగన్‌తో ప్రారంభిస్తున్నట్లు జనాలను నమ్మిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. అనుచరులకు అక్రమాలు చేసేందుకు లైసెన్సులు ఇచ్చినట్లుగా వుందని దీంతో మట్కా, పేకాట, రియల్ ఎస్టేట్, భూకబ్జాలు ప్రతిదానిలోనూ విచ్చలవిడిగా అక్రమాలకు అనుచరులు పాల్పడుతున్నారన్నారు. ఇవే చివరి అవకాశం అన్నట్లుగా మంత్రి వారికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారన్నారు. వై నాగేశ్వరరావు మాట్లాడుతూ వైకాపా పాలనకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. టిడిపి హాయంలో జరిగిన అభివృద్ధి పనులను తాము చేసినట్లుగా వైకాపా నేతలు చెప్పుకుంటున్నారని అన్నారు. వైకాపా చెప్పే అభివృద్దిలో దాదాపు 80శాతం పనులు టిడిపి హయాంలో పూర్తిచేసినవేనని అయితే ఇప్పుడు వారే చేసినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటని ఇది వైకాపా నేతలకు తగదని వారన్నారు. చెరువులు నింపే కార్యక్రమాన్ని అప్పటి డిప్యూటీ సిఎం కెయి హయాంలో ఏమేరకు జరిగిందో వారికి తెలియదాయని ప్రశ్నించారు. ధరలు ఆకాశన్నంటున్నాయని రాష్ట్ర ప్రజలంతాకూడా ఇదేం ఖర్మ అంటూ నెత్తినోరు బాదుకుంటున్నారని ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా వైకాపాను సాగనంపుదామా అన్నట్లు ఎన్నికలకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. పాదయాత్ర సందర్భంగా తెలుగుతమ్ముళ్ల డిజె సిస్టం పాటలకు స్టెప్పులు వేస్తూ పార్టీ పతాకాలతో కదం తొక్కారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, అబ్బిరెడ్డిపల్లి గోవిందు, పార్టీ పట్టణ అధ్యక్షులు సిఎం శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఎస్ శ్రీనివాసులు, తెలుగుయువత నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గౌతంరెడ్డి, ఐటిడిపి నాయకులు పీరా, టిడిపి నాయకులు మంగమూరి గోపాల్, కన్నపుకుంట మదుసూదన్‌రెడ్డి, మల్కాపురం సుదాకర్, పాలరాజ్, లారీ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ సింహగర్జనకు తరలిరండి

– ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె,డిసెంబర్2,ప్రభాతవార్త:** ఈనెల 5వ తేదిన కర్నూలులో నిర్వహించే రాయలసీమ సింహగర్జనకు పార్టీలకు అతీతంగా ప్రజలందరు తరలిరావాలని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 5వ తేది సోమవారం ఉదయం 9.30గంటలకు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు బనగానపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్దకు రావాలని అక్కడి నుండి ఏర్పాటుచేసిన వాహనాలలో కర్నూలులో న్యాయరాజధాని ఏర్పాటుకు మద్దతుగా నిర్వహించబోతున్నా రాయలసీమ సింహగర్జనకు తరలివెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం మధ్యాహ్నం నన్నూరు టోల్‌ప్లాజా దగ్గర భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అదే విధంగా నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు,ఎంపిటీసీలు,ఎంపిపిలు, సర్పంచ్‌లు, వార్డుమెంబర్లు,వైసీపీ అనుబంధ సంఘాల కన్వీనర్లు,సభ్యులు,బూత్ కమిటీ కన్వీనర్లు,సభ్యులు, మేధావులు,విశ్రాంత ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల నాయకులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, న్యాయవాదులు,రైతు సంఘాల ప్రతినిధులు,వైద్యులు,విద్యార్థులు,వ్యాపార సంఘాల ప్రతినిధులు,అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు,అన్ని సామాజిక వర్గాల కుల సంఘాల నాయకులు,సామాజికవేత్తలు, సామాజిక సేవా సభ్యుల ప్రతినిధులు,మహిళా సంఘాల ప్రతినిధులు,నియోజకవర్గ ప్రజలు అందరు పాల్గొని రాయలసీమ సింహగర్జన మహాసభ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు.

## శుద్దజలం మాటలకే పరిమితం..!

– అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారుతోన్న వైఎస్సార్ సుజల స్రవంతి పథకం

**తుగ్గలి,డిసెంబరు 2,ప్రభాతవార్త :** తుగ్గలి మండలంలో వైఎస్సార్ సుజల స్రవంతి పథకం నీరు గారిపోతుంది అంటూ పలువురు విమర్శిస్తున్నారు. మండలంలోని తుగ్గలి,శభాష్‌పురం, మారెళ్ల,ముక్కెళ్లతో పాటు మరిన్ని గ్రామాల్లో వైఎస్సార్ సుజల స్రవంతి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన మినీ ట్యాంకులలో శుద్దిజలం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని 24గ్రామాలకు వైఎస్సార్ సుజల స్రవంతి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన 26శుద్ది జల మినీ ట్యాంకులు కలవు. ఈ మినీ నీళ్ల ట్యాంకులకు ఉప్పరపల్లిలోని మదర్ ట్యాంక్ నుండి ట్రాక్టర్ల ద్వారా శుద్ది జలాన్ని మినీ ట్యాంకులకు గతంలో సక్రమంగా సరఫరా జరుగుతుండేదని ఇటీవల కాలంలో దాదాపు నెలరోజులకు పైగా మినీ ట్యాంకులకు నీటిసౌకర్యం లిలిచిపోయింది. పలుకుబడి ఉన్న నాయకుల గ్రామాలకు మాత్రం శుద్దజలం ట్రాక్టర్లతో ట్యాంకర్ ద్వార సరఫరా జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పలుకుబడి లేని నాయకుల గ్రామాల్లోని మినీ ట్యాంకులలో శుద్ది జలం లేక దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు శుద్ది జలాన్ని అందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం నియమిస్తే అధికారులు,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు శుద్ది జలం అందక తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొందని వాపోతున్నారు. శుద్దజలం ట్యాంకుల ద్వారా తీసుకునేందుకు రూ.200లు రీచార్జ్ చేసినా కార్డులకు ఒక్కొక్కరి వద్ద నుండి రూ.250లు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఒక్కొక్క రీచార్జ్ కార్డునకు అదనంగా రూ.50లు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మినీ ట్యాంకులో శుద్దిజలం లేక కొనుగోలు చేసిన రీచార్జ్‌కార్డులు నిరుపయోగంగా మండలవ్యాప్తంగా వేల సంఖ్యలో మూలనపడి ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మినీ ట్యాంకు ద్వారా నీటిసమస్యను పరిష్కరించకుండ కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చొరవ తీసుకుని గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ సుజల స్రవంతి మదర్ ట్యాంక్ నుండి ఆయా గ్రామాల్లోని మినీ ట్యాంకులకు నీటి సరఫరాను జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాదాపు నెలరోజులకు పైగా ఆయా గ్రామాల్లో మినీ ట్యాంకుల్లో శుద్దిజలం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోని అధికారి,కాం ట్రాక్టర్‌పై జిల్లా అధికారులు చర్యలు తీసుకుని గ్రామాల్లో మినీ ట్యాంకులను శుభ్రపరిచి సక్రమంగా శుద్దిజలం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ కాశిరెడ్డినాయన స్వామి 27వ ఆరాధన మహోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీల నిర్వహణ

**బనగానపల్లె,డిసెంబర్2,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని సంజామల మండలం ఆల్వకొండ క్రాస్ రోడ్డు నందు వెలసిన శ్రీ కాశిరెడ్డినాయన స్వామి 27వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు వై.ఎస్.కాశీం,దారెడ్డి సుధాకర్‌రెడ్డిలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కాశిరెడ్డినాయన 27వ ఆరాధన మహోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలను డిసెంబర్ 6వ తేదిన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ10వేలు నగదుతోపాటు మెడల్స్,రెండవ బహుమతి రూ.5వేలు నగదు,మెడల్స్,మూడవ బహుమతి రూ.3వేలు,మెడల్స్,నాల్గవ బహుమతి రూ.1000,మెడల్స్ అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఆసక్తి గల వారు తమ తమ జట్ల పేర్లను డిసెంబర్ 4వ తేదిలోపు రూ.400లు రుసుము చెల్లించి వారి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.మరిన్ని వివరాలకు వై.ఎస్.కాశీం సెల్: 9603858147,దారెడ్డి సుధాకర్‌రెడ్డి సెల్: 8179766825 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఈనెల 7వ తేదిలోగ భూహక్కు పత్రాలు పంపిణి చేయండి

– జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్

**నంద్యాల విద్య, డిసెంబరు 2, ప్రభాతవార్త:** జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో ఈనెల 7వ తేదిలోగ భూహక్కు పత్రాల పంపిణి కార్యక్రమాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి విడియోకాన్ఫరెన్స్ ద్వారా 2023 ఓటర్ల జాబితా, మ్యూటేషన్ దరఖాస్తులు, పిఓఎల్‌ఆర్ రీసర్వే స్పందన అర్జీలు, పౌరసరఫరాలు వంటి వాటిపై తహాశీల్దార్‌లకు, అర్డీఓలకు విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. చుక్కలభూములకు సంబంధించి 3912 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అవి వెంటనే క్లియర్ చేయాలని అదేశించారు. జగనన్న విద్యాదీవెన, విద్యావసతి జాబితాలను తయారుచేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పులు,చేర్పులు చేయాలన్నారు. 18,19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుడేటా ప్రతిరోజు ఎన్నికల సంఘానికి పంపించాలని అధికారులను అదేశించారు. ఈవిడియోకాన్ఫరెన్స్‌లో డిఆర్వో పుల్లయ్య, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు వెంకటరెడ్డి, ఎం దాసు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు అన్నిమండల తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

## నాకు నా కుటంబానికి రక్షణ కల్పించాలంటూ పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయింపు

**వెల్దుర్తి,డిసెంబర్2,ప్రభాతవార్త :** నాకు,నా కుటుంబానికి,నా పొలానికి రక్షణ కల్పించాలంటూ వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ ఎదుట మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,చిన్నగోపాల్‌గౌడ్‌లు ప్లకార్డులు చేత పట్టుకొని శుక్రవారం బైఠాయించారు.ఇంతలో పోలీసులు అక్కడికి చేరుకొని ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడమని కోరగా ససేమిరా అన్నారు.అనంతరం పోలీస్ ఉన్నతాధికారుల హామీ మేరకు నిరసన విరమించారు.ఈ సందర్భంగా బలరాంగౌడ్,చిన్నగోపాల్‌గౌడ్‌లు మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణ సమీపంలోని సర్వే నెంబర్ 486-1లో గల తమ పట్టా వ్యవసాయ భూమిలో ఇసుకాసురులు అక్రమంగా అనుమతి లేకుండా త్రవ్వకాలు జరిపి ఇసుకను ట్రాక్టర్‌లలో తరలించి వేరేచోట డంప్ చేశారు.తాము ఆ డంప్‌ను గుర్తించి ఎస్ఐ,రెవెన్యూ అధికారులకు బుధవారం విన్నవించుకున్నామని, అదేవిధంగా ఆ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సైతం తాము పోలీసులకు పట్టించామన్నారు. ఇసుకాసురులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తాము ఈ ఆందోళన చేశామని,ఇందుకు సంబంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారుల హామీ ఇవ్వడంతో ఈ నిరసనను విరమించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా ఎస్సీ సెల్ జిల్లానాయకులు వీరభద్రుడు,ఎం.బజారు,రామచంద్రనాయుడు,రామచంద్రుడు,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి సమస్యను ప్రతిష్టతక్మంగా తీసుకోంటా

– మాజీ ఎమ్మెల్యే బివి

**ఎమ్మిగనూరు. డిసెంబర్02 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపి పాలనతో ప్రజలకు నమ్మకం పోయిదని ఒక్క చాన్స్ అని రాష్ట్ర ప్రజలను సర్వనాశనం చేశాడని నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటి సమస్యను ప్రతిష్టతక్మంగా తీసుకోని వారికి అండగా నిలుస్తాన్నాని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ టీడీపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా సోగనూరు గ్రామంలో టీడీపి నాయకులు, కార్యకర్తలుతో జెండావిష్కరణ చేసి టీడీపి వ్యవస్థాకులు క్రీశే ఎన్‌టీఆర్, క్రీశే మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డిల చిత్రపటాలకు పూలామాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికలో ప్రచారంలో ఇచ్చిన హామిలు అమలు చేయకుండా ఇదేంటని ప్రశ్నించిన నాయకులు, ప్రజలపైనా తప్పుడు కేసులు బనాయించి భయాబ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు, అన్నోస్తున్నాడు మంచి రోజులు వస్తాయని చెప్పి అన్న వచ్చి సూమారు 3 సంవత్సరాలు గడిచిన కూడా మంచి రోజులు ఎక్కడ దరిదాపులో కూడా కనబడటం లేదని ఎద్దేవా చేశారు, అదేవిధంగా కరెంటు చార్జీలు తగ్గాలంటే జగన్ రెడ్డి దిగిపోవాలిని నినాదాలు చేశారు, ఆర్‌టిసి చార్జిలు, ఉప్పు,పప్పు, నూనె ధరలు తగ్గలంటే జగన్ రెడ్డి పోవాలి, డిజిల్ , పెట్రోల్ ధరలు పెంచారు, ఇలాంటి ప్రభుత్వని చరిత్రలో చూడలేదని అభివృద్ధి పేరిట ప్రజలకు వందల్లో వేసి వారి నుండి ట్యాక్సుల పేరిట వేలు, లక్షల్లో వసూలు చేస్తూ సామాన్య ప్రజల నడ్డి విరిస్తూ బ్రతుకు భారం అయ్యే విధంగా పరిపాలన కోనసాగిస్తున్నారన్నారు. గిట్టు బాటు ధరలు నిలకడలేని పాలన, రాజధాని రాజకీయాలు వంటి ఏ రకమైన సమస్య ఉందో అని అడిగి తెలుసుకోని 9261292612 ఫోన్ మొబైల్ నుండి మిస్డ్ కాల్ ఇప్పిస్తున్న బివి జయనాగేశ్వరరెడ్డి . ఈకార్యక్రమంలో సోగనూరు గ్రామా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి మాలాధారులకు అన్నదానం చేసిన యువనేత కాటసాని శివనరసింహారెడ్డి

**కర్నూలురూరల్,డిసెంబర్2,ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తా నందు వెలసిన వీరాంజనేయస్వామి ఆలయంలో యువనేత కాటసాని శివనరసింహారెడ్డి ఆంజనేయస్వామి మాలధరించిన స్వాములకు అన్నదానం చేశారు.ముందుగా యువనేత కాటసాని శివనరసింహారెడ్డి మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో వీరాంజనేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల నుండి ఆశీర్వాదం తీసుకుని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 450 నుండి 500 మంది ఆంజనేయస్వామి మాలాధార భక్తులకు అన్నదానం చేశారు.ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి హాజరైన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తనయుడు కాటసాని శివనరసింహారెడ్డితో కల్లూరు మండలంలోని యువకులు,మహిళలు సెల్ఫీలు దిగుతూ పూలమాలలువేస్తూ ఆయనకు ఆహ్వానం పలికారు.అలాగే ఆంజనేయస్వామి మాలాధార భక్తులు మాట్లాడుతూ పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి దైవభక్తి,ఆధ్యాత్మిక చింతన ఎక్కువ అని జగమెరిగిన సత్యమని అలాగే ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ కాటసాని శివనరసింహారెడ్డి మాలధరించిన ఆంజనేయస్వామి భక్తులకు ఎంతో భక్తిశ్రద్దలతో భిక్షను స్వాములకు స్వయంగా వడ్డించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మాలాధరణ స్వాములు పేర్కొన్నారు.ఆలయ ప్రాంగణం ఆంజనేయస్వామి మాలధరించిన స్వాములతో మరియు వారి కుటుంబీకులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతరెడ్డి మరియు ఆలయ ఈవో దినేష్,యల్లారెడ్డి,రమేష్‌రెడ్డి,విష్ణు,మున్నా,రాజు, దుర్గా, ఆంజనేయ మాలధారుడు స్వామి నరేంద్రలు పాల్గొన్నారు.

## వైకాపాకు మరోసారి అకాశం ఇస్తే విధ్వంసమే: తెదేపా

**జూపాడుబంగ్లా, డిశంబర్ 2, ప్రభాతవార్త :** వైకాపాకు మరోసారి అవకాశం ఇస్తే విధ్వంసం, అరాచకం, దౌర్జన్యాలు పెరిగిపోతాయని నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిథి కాకరవాడ చిన్న వెంకటస్వామి అన్నారు. ఇదేం కర్మ..ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పోతులపాడు గ్రామంలో టిడిపి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం పేరుతో ప్రభుత్వం ప్రజల్ని నిలువు దోపిడి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్ మాట్లాడుతూ సిఎం జగన్ నిత్యం అబద్దాలు చెబుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఉద్యోగులు,రైతులు, మహిళలు, నిరుద్యోగులు, కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే అన్యాయం చేస్తూ వస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా మళ్లీ చంద్రబాబు నాయుడే ముఖ్యమంత్రి కావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వం పెంచేస్తున్న చార్జీలు, రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుని పోవటం లాంటి అనేక అంశాలను తెలుగు తమ్ముళ్ళు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్ కుమార్, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అబ్దుల్ రవూఫ్, టిడిపి నాయకులు శివరామిరెడ్డి, రవికుమార్,మాజీ సర్పంచ్ రవికాంత్, శేఖర్‌గౌడు, దస్తగిరి,గుర్రం లక్ష్మినారాయణ, భాష్కర్, వేణుగోపాల్ రెడ్డి,పిక్కిలి శ్రీనివాసులు, రమణారెడ్డి, ఉశేనయ్యగౌడు తదితరులు పాల్గొన్నారు.



## చేతులు తడిపితేనే పనులు చేస్తారా..

### :-ఎంఎల్ఎ చెప్పినా చేయ్యరా..

### :-విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై సభ్యుల ధ్వజం..

### :-వాడి వేడిగా కొనసాగిన మండల మీట్..

**కోసిగి, డిసెంబరు 2, ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చేతులు తడిపితేనే పనులు చేస్తున్నారని, ముఖ్యంగా నియోజకవర్గ ఎంఎల్ఎ చెప్పినా కూడా పనులు చేయక విద్యుత్ అధికారులు అలసత్వంగా వ్యవహరిస్తున్నారని విద్యుత్ అధికారులపై మండల సభ్యులు ధ్వజమెత్తారు..శుక్రవారం కోసిగి సర్వసభ్య సమావేశం ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక మండల సమావేశ భవనంలో వాడీవేడీగా జరిగింది.. ఈ సమావేశంలో అజెండాలో పొందుపరిచిన విషయాలను చర్చించే నేపథ్యంలో విద్యుత్ శాఖకు సంబందించిన అంశం గురించి విద్యుత్ అధికారి గోవింద్ మాట్లాడుతుండగా జెడ్పిటిసి సభ్యులు పవిత్ర, వ్యవసాయ సలహా మండలి ఉపాధ్యక్షులు బెట్టన్నగౌడ్, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహంతేష్‌స్వామిలు కలుగజేసుకుని విద్యుత్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసారు.. రైతులకు అందించే విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారన్నారు.. ముఖ్యంగా బిల్లులు చెల్లించలేదని రైతులను వేదిస్తూ, రైతుల పట్ల విచక్షణ రహితంగా ప్రవస్తిస్తున్నారని మండి పడ్డారు.. అంతేకాక మిని ట్రాన్స్‌ఫార్మర్లు అందించే విషయంలో సిబ్బందికి చేతులు తడిపితేనే పనులు చేస్తున్నారని, రైతుల నుండి బహిరంగంగానే డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.. నదీతీర గ్రామ పొలాల్లోని రైతులకు అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల అమరికపై స్థానిక ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి విద్యుత్ అధికారులకు చెప్పినా కూడా ఎంఎల్ఎ ఆదేశాలు సైతం బేఖాతార్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.. అలాగే స్థానిక పులికనుమ ప్రాజెక్టు సమీపంలోని ఒక రైతు మిని ట్రాన్సుఫార్మర్‌కు చలానా కట్టితే అతనికి మంజూరైన ట్రాన్సుఫార్మర్ వేరొక రైతు పొలం అమర్చడం ఎంత వరకు సమంజసమన్నారు..న్యాయబద్ధంగా ప్రభుత్వానికి చలానా కట్టితే ట్రాన్సుఫార్మర్ ఇవ్వకుండా చేతులు తడిపిన రైతుకే విద్యుత్ సిబ్బంది పనులు చేస్తున్నారన్నారు..దీంతో తన సిబ్బంది తప్పిదంతో పొరపాట్లు జరిగాయని ట్రాన్సుఫార్మర్‌కు కట్టిన చలానాను తన వద్దకు తీసుకొస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తానని విద్యుత్ ఏఈ గోవిందు సభకు తెలిపారు.. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయని అయితే నేటి వరకు వీటికి సంబందించిన బిల్లులు రాకపోవడంతో తాము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కొందరు సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఏఈ యుగందర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.. దీంతో ఏఈ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ బిల్లులు అన్ని కూడా ప్రభుత్వానికి పంపడం జరిగిందని, అంతేకాక ఎంబుక్‌లు కూడా రికార్డు చేసి నివేదికలను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు.. కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి మంజూరులు జరగలేదన్నారు.. కానీ త్వరలోనే బిల్లులు వస్తాయని చెప్పారు.. అనంతరం రోడ్లు, భవనాల ఏఈ మాట్లాడుతూ సాతనూరు నుండి కందుకూరు గ్రామం



విద్యుత్ అధికారిని నిలదీస్తున్న మండల సభ్యులు.

మీదుగా హాళ్వీ క్రాస్ రోడ్డు వరకు తారు రోడ్డును వేయడం జరిగిందని, అలాగే కచాపురం నుండి ఐరన్‌గల్, జంపాపురం మీదుగా కోసిగి వరకు తారురోడ్డును వేయడం జరిగిందని, అంతేకాక బెలగల్ నుండి కోసిగి వరకు కూడా తారురోడ్డు పనులు జరుగుతున్నాయని వివరించారు..కాగా గతంలో ఉన్న రోడ్డు కాంట్రాక్టర్‌ను ససె ్పండ్ చేయడం జరిగిందని, దీంతో మాలపల్లి నుండి పల్లెపాడు మీదుగా కోసిగికి తారురోడ్డు వేసేందుకు టెండర్లు పిలిచామన్నారు..ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు యుగంధర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, షేక్షావలి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గురుశేఖరమ్మ, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు..

## తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కృషి

### -తపాల ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్..

### :-జాతీయ కార్యదర్శికి ఘన సన్మానం..



**కోసిగి, డిసెంబరు 2, ప్రభాతవార్త :** దేశ స్థాయిలో తపాల కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కారించేందుకు తన వంతు కృషి చేస్తానని జాతీయ గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు.. కోసిగి పోస్టాఫీసులో విధులు నిర్వర్తిస్తున్న చంద్రశేఖర్ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శిగా ఎన్నుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక పోస్లాఫీసులు సబ్‌పోస్ట్‌మాస్టర్ గురులింగయ్య అధ్యక్షతన సిబ్బంది ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ జీతానికి విధులు నిర్వర్తిసు ్తన్న తపాల ఉద్యోగులు వెట్టి చాకిరిలో మగ్గుతున్నారన్నారు.. ఈ తపాల ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు వారిని రెగ్యులర్ చేయాలని, ముఖ్యంగా వారికి రావాల్సి న పదోన్నతులు వచ్చేలా పార్లమెంట్‌లో ప్రధాన అంశంగా పెడుతామన్నారు.. మారుమూల గ్రామం నుండి జాతీయ స్థాయికి ఎదగడానికి తనకు ఎంతో ప్రోత్సా హమిచ్చిన తన తోటి సిబ్బందికి రుణపడి ఉంటానన్నారు..అనంతరం కోసిగి తపాల ఉద్యోగులు చంద్రశేఖర్‌ను దుశ్శావలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో తపాల సిబ్బంది రామ్‌ప్రసాద్, గోపాలస్వామి, పరుశురాముడు, జిలానీ, రామమూర్తి, వినోద్, తదితరులు పాల్గొన్నారు..

## హజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలి



**ప్యాపిలి డిసెంబరు2(ప్రభాతవార్త):** మండల సర్వసభ్య సమావేశాలకు హజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామరెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం మండల సర్వసబ్య సమావేశాన్ని ఎమ్పీపి గోకులలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలకోకసారి నిర్వహించే మండల సమావేశాలకు అధికారులు రాక పోవడం ఏమిటని నిలదీశారు. గ్రామాలలో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాల్సి న అధికారులు రాకపోతే సమావేశాలను నిర్వహించి ఏమి లాభమని ప్రశ్నించారు. ప్రజలకు సంక్షేమ కోసం అవసరమైన పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని స్పష ం చేశారు. గ్రామాలలో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో నెలకోన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించాల్సి న అధికారులే సమావేశాలకు రావడం లేదని, సమావేశాలకు హజరు కాని అధికారులకు మెమోను జారీ చేయాలని ఎమ్పీడివోను ఆదేశించారు. మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు హజరు కాకపోవడం వల్ల మొక్కుబడిగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, తాహసిల్దార్ మారుతి, ఏవో షేక్షావలి, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు , అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థి దశ నుండే రాజ్యాంగ స్పూర్థి అలవరుచు కోవాలి

### - జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రహామాన్



**కోవెలకుంట్ల, డివంబరు 2,ప్రభాతవార్త :** విద్యార్థి దశ నుండే బాలబాలికలు రాజ్యాంగ స్పూర్థిని అలవరుచుకోవాలని కోవెలకు ంట్ల జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రహామాన్ చెప్పారు. రాజ్యాంగ దినోత్స వము పురుస్కరించుకుని కోర్టు అవరణములో ఏర్పాట్లు చేసిన వ్యాస రచన, క్విజ్,చర్చ కార్యాక్రమాలను జడ్జి అబ్దుల్ రహామాన్ అద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్బముగా కోర్టు పరదిలోని ఉన్న కోవెలకుంట్ల,ఉయ్యాలవాడ, మండలాలల్లోని వివిద పాఠశాల నుండి 124మంది విద్యార్థినీ విద్యార్థులు పోటీ వ్యాస రచన, క్విజ్, చర్చ పోటీల్లో పాల్గొన్నారు.వ్యాస రచనతో పాటు అరు ఏడు తరగతుల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనము,బొమ్మలు గీయడము వంటి కాంపిటేషన్ నిర్వహించడము జరిగింది. ఈసందర్బముగా వారిని ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ విద్యార్థి దశలో చట్టాలు,అలాగే మర బారత రాజ్యాంగము ఏమిటి,అలాగే మావన హక్కుల గురించి తెలుసుకోవాలని చెప్పారు. వీటిని మీ మనుస్సు నందు నేమరు వేసుకుంటు రాజ్యాంగ ప్రతిభ ఏపాటి దనేది మనకు అర్థము అవుతుందని చెప్పారు. అలాగే చిన్న తనము నుండి చర్చ కార్యక్రమాల్లో పాల్గొంటే మన మేదాశక్తి పెరుగుతుందని చెప్పారు. అనంతరము విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందించారు ఈకార్యక్రమంలో యంఈఓ తిమ్మరెడ్డి న్యావాదులు జియల్ నరసింహాలు,బార్ అసోషియేషన్ అద్యక్షులు మల్లికార్జునరెడ్డి సెక్రటరీ శ్రీనివాసులుట్రెజర్ నాగేషు, జాయింట్ సెక్రటరీ ఓబులేసు,కాశీం,శ్రీకాంత్, మీరావలి, రాజశేఖరు, ప్రేమనాద్‌బాబు,చంద్రుడు, రమేష్, తిరుపతయ్య, ప్రభుత్వంసివిల్ న్యాయవాది వెంకటేశ్వర్లు, క్రిమినల్ న్యాయవాది తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వర్కూరు ఎంపిపి పాఠశాలను పరిశీలించిన ఎంఇవో

**కోడుమూరు, డిసెంబర్ 2 , రూరల్ ( ప్రభాతవార్త ) :** మండలంలోని వరూ ్కరు ఎంపిపి పాఠశాలను శుక్రవారం ఎంఇవో అనంతయ్య పరిశీలించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అంతే గాక పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న అసైన్‌మెంట్ 2 పరీక్షలను ఆయన పరిశీలించారు. పాఠశాలలో మొత్తం 104 మంది విద్యార్థులు చదువుతుండగా వీరికి ప్రధానోపాద్యాయులు విక్టర్, అధ్యాపక బృందం కరుణ కుమారి,సత్యలీలు విద్యా బోదనలు నిర్వహిస్తున్నారు. అనంతరం పాఠశాలలో నాడు నేడు ఫేస్2లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.

## అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అమలు

### -నందికొట్కూరు ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్

**పాములపాడు రూరల్,డిసెంబరు2,ప్రభాతవార్త :** అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని నందికొట్కూరు ఎంఎల్ఏ తొగూరు ఆర్థర్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలో భానకచర్ల గ్రామంలోని గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ లబ్ధిదారులకు సియం జగన అందచేసిన పత్రాలను ఎంఎల్ఏ అందచేశారు.అనంతరం గ్రామప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా మహిళల సంక్షేమమం కోసం వైయస్ఆర్ ఆసరా,చేయూత వంటి పథకాలు,విద్యార్థులకు జగనన్న వసతి దీవెన,విద్యాదీవెన అమ్మఒడి పథకాలు అందిస్తున్నారని వివరించారు.కరోనా సమయంలో దేశంలోని అన్ని రాష్ట్రాలు ప్రజలకు ఏమిచేయలేకపోయినా,వైయస్ఆర్ కాం గ్రెస్‌పార్టీ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలిచి ఎన్నోపథకాలను ప్రవేశపెట్టిరని కొనియాడారు.మండలంలో నెలకొన్న సమస్యలపై అధికారులు సమన్వయంలో పనిచేసి పరిష్కరించాలని సూచించారు.కార్యక్రమంలో తహసిల్దార్ రత్నరాధిక,ఎంపిడివో శివనాగలీల,గ్రామసర్పంచ్ ఆవుల జయసుధ,ఏపి వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య,ఉర్దు అకాడమి డైరక్టర్ షుకూర్,కో-ఆప్టెడ్ మెంబర్ ముర్తుజావలి,వైకాపా రాష్ట్రనాయకులు రఘురామయ్య,మండల నాయకులు ముడియాల రమణారెడ్డి,గంటా రమేష ,రామలింగేశ్వరరెడ్డి,నెమలి వెంకటరమణారెడ్డి,శ్రీనివాసులు,ఏసురత్నం,సామేలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమిపూజ



**గడివేముల, డిశంబర్02, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలోని కొత్రపోలూరు రస్తాలో మినరల్‌వార్ ప్లాంటు పక్కన నూతన గ్రంథాలయ నిర్మాణం కోసం శుక్రవారం నాడు కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరవగా, స్థానిక గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ నూతన గ్రంథాలయ భవన నిర్మాణం కోసం రూ.13 లక్షలు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ సభ్యులు ఆర్‌బీ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రవణమ్మ, రాజరాజేశ్వరి, హైస్కూల్ హెచ్‌ఎం రామేశ్వరరావు, వీఆర్వో సామన్న, గ్రంథాలయ అధికారులు గోవిందరెడ్డి, బషీర్‌అహ్మద్, కృష్ణారెడ్డి, మధు, రవి, రాజు, శ్రీనివాసరెడ్డి, భాగ్యలక్ష్మి, శ్రీధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు కింద పడి వృద్దురాలు మృతి



**పత్తికొండ,డిసెంబర్2,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో మం డ్రోపేట స్కూల్ దగ్గర పుట్టపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పుట్టపర్తి నుండి మంత్రాలయానికి వెలుతున్న బస్సు కింద పడి వృద్దురాలు అక్కడిక్కడే మృతి చెందింది.పత్తికొండ మండలం పుచ్చకలమాడ గ్రామానికి చెందిన బండమ్మ ఉరఫ్ మునెమ్మ(65) హోటళ్లల్లో,ఇళ్లల్లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుంది.ఇందులో భాగంగా శుక్రవారం మునెమ్మ పట్టణంలోని బంకు దగ్గరకు వెలుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు దర్యాప్తు చేపట్టారు.

## వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రచారం నిర్వహించిన టీడీపీ నాయకులు



**కౌతాళం, డిశంబర్02, ప్రభాతవార్త ;** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రాబునాయుడుదేశాల మేరకు 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమాన్ని మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రారంభించారు. క్లస్టర్ ఇన్‌చార్జి అల్లూరి వెంకటపతిరాజు ఆధ్వర్యంలో మండలంలోని ఎరిగేరి గ్రామంలో పులిగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ పోస్టర్లు విడుదల చేశారు. క్లస్టర్ పరిధిలోని కౌతాళం, ఎరిగేరి, తోవి, బదినేహాల్, కుంటనహాల్, ఉప్పరహాల్, రౌడూరు గ్రామాల యూనిట్, బూత్ ఇన్‌చార్జిలకు ఇదేం కర్మ కార్యక్రమం మెటీరియల్ అందజేసి ఎరిగేరి గ్రామంలో ఇదేం కర్మ- మన రాష్ట్రానికి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, క్లస్టర్ల తెలుగు రైతుసంఘం జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతిరాజు, ఎరిగేరి గ్రామంలోఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైఎస్సార్ ప్రభుత్వం వైఫల్యాలు వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది, ప్రజల కోసం పనిచేసే పార్టీ టీడీపీ అని చెప్పారు. వైసీపీ పార్టీ ప్రజలకు చేసిందేమిలేదని ప్రజలకు వివరించారు. ప్రజలను పలకరిస్తూ వైఎస్సార్ ప్రభుత్వం మోసాలు తప్పా అభిఏద్ధి చేసింది ఏమీ లేదు అని ప్రజలకు వివరించారు. ప్రజలను పలకరిస్తూ వైసీపీ ప్రభుత్వం మోసాలు తప్పా అభివృద్ధి చేసింది ఏమీ లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురువ వీరేష్, డా.రాజానంద్, ఎరిగేరి బసవరాజు, రాజబాబు, దొడ్డనగౌడ్, వెంకటేష్‌గౌడ్, మైనార్టీ సంఘం జిల్లా కార్యదర్శి రహిమాన్, తిప్పలదొడ్డి రామంజి, ఉమేష్‌గౌడ్, అన్ని గ్రామాల యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు మరియు ఐటీడీపీ బృందం మంజునాథ, ఏసీ వీరేష్, గ్రామ టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ఘనత జగన్‌దే

### - ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ



**చిప్పగిరి,డిసెంబరు 2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ఘనత మన జగన్‌కే దక్కుతుందని ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం టిడిపి పార్టీ అధినేతల ఆదేశాల మేరకు రామదుర్గం,నగరడోన,నేమకల్లు గ్రామాల్లో ఇదేమి ఖర్మరా మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి కన్వినర్ లాయర్ షేక్షావలి,జడ్‌పిటిసి మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలూరు ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ పాల్గొని మాట్లాడుతూ ప్రతిపథకంలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ఏ పథకంలో చూసినా 100శాతానికి గాను ఏదో ఒక 25శాతం పంపిణీ చేసి ప్రతిఒక్కరికి అందించామని గొప్పలు చెప్పుకోవడం వారికి అలవాటైపోయిందన్నారు. మన ప్రభుత్వం ఉన్నప్పుడు ఇంటి పెద్ద చనిపోతే వారికి రూ.5లక్షలు చంద్రబాబు అందించారన్నారు. ఇప్పుడు ప్రజలంతా కూడా ఇదేమి ఖర్మరా..మన రాష్ట్రానికి ఒక్క పొరపాటు చేసి ఈ భాదలు అనుభవిస్తున్నామని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. మరొకసారి పొరపాటుకు తావివ్వకుండ చంద్రబాబును సిఎం చేసుకుందామన్నారు. నగరడోన గ్రామంలో యువకుడు అంజి మాట్లాడుతూ గ్రామంలో కనీస సమస్యలు సిసిరోడ్లు,మురికి కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యలను టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ దృష్టిలో ఉంచుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు,సర్పంచ్‌లు సావిత్రి,సుశీలమ్మ,పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు తిమ్మయ్య,నన్నప్ప,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు సోమశేఖర్‌నాయుడు,మాజీ ఎంపిటిసి భాస్కర్,పులికొండ చంద్ర, ఉమాకాంత్‌స్వామి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, పండ్ల తోటలపై ఏటీఎంఏ వారి సౌజన్యంతో శిక్షణ



**గడివేముల, డిశంబర్02, ప్రభాతవార్త ;** మండలంలోని గని, ఎల్.కె.తండా గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఏటీఎంఏ వారి సౌజన్యంతో శిక్షణ మరియు సందర్శన నిర్వహించారు. పశువుల ఎరువును ట్రైకోడెర్మా విరిడితో అభివృద్ధి పరించేందుకు మరియు వివిధ పురుగుమందులు ఫంగిసైడ్స్ మరియు బయో ఏజెంట్‌తో విత్తనశుద్ధి చేసినటువంటి ప్రదర్శనలు రైతులకు చూపించారు. జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మామిడి, అరటి, జామ, చీని మరియు మిరప పంటల్లో వచ్చే చీడపీడలను వాటికి అవలంబించవలసిన సస్యరక్షణ పద్ధతులను, వాటిని ఏ విధంగా అరికట్టాలని అని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ప్రస్తుతం వ్యవసాయశాఖలో రైతులకు అందిస్తున్నటువంటి సేవలను రైతులకు విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి నాగరాజు, మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి, సహాయ వ్యవసాయ శాఖల అధికారి రాజశేఖర్, జెడ్పీయన్‌ఎఫ్ ప్రకృతి వ్యవసాయశాఖ మరియు వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రాయలసీమ యువ గర్జనపై తప్పని వర్గపోరు

### -వేరు.. వేరు...గా జన సమీకరణకు పాట్లు

### - ఈ .. గట్టా... ఆ గట్టూ.... ఏ గట్టు నుంచి వెళ్లాలో...?

### - కోడుమూరులో చర్చనీయాంశంగా మారిన ఇరు వర్గాల నేతల పిలుపు

**కోడుమూరు, డిసెంబర్ 2 , ( ప్రభాతవార్త ) :** కర్నూల్‌లో న్యాయ రాజధానిని ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 5వ తేదిన విద్యార్థి సంఘాల జెఎసి, యువకులు,మేధావులు కర్నూలులో తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాయలసీమ యువ గర్జన సభకు వైసీపీ మద్ధత్తు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు ఇచ్చిన విషయం విదితమే. అందుకే వైసీపీ ఈ కార్యక్రమాన్ని సక్సేస్ చేసుకుంటే ఇక్కడి నుంచే వికేంద్రీకరణ పోరాటానికి నాంది పలికినట్లు వైసీపీ బావిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగమే ఈ కార్య క్రమాన్ని విజయవంతం కావడానికి రాయలసీమ జిల్లాలోని అన్ని జిల్లా ,తాలుకా,మండల,గ్రామస్థాయి నుంచి జన సమీకరణకు వైసీపీ సమాయత్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇదే ప్రకారంగా కోడుమూరు నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో జన సమీకరణకు ఇప్పటికే పార్టీ శ్రేణులకు పార్టీలోని కీలక నేతలు సమాయత్తం చేయడంలో బిజీ అయ్యారు. ఇది ఇలా ఉండగా కోడుమూరు నియోజకవర్గంలో రాయలసీమ యువగర్జన కార్యక్రమానికి కూడా వర్గ పోరు తప్పడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు వేరు వేరుగా వైసీపీ క్యాడర్స్‌తో విడి విడిగా సమావేశాలు నిర్వహించి విద్యార్థి సంఘాల జెఎసి,యువకులు, మేధావులు తలపెట్టిన రాయలసీమ యువగర్జన సభ విజయవంతం చేయాలని పిలుపు నివ్వడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఇలా నేతలు ఎవరికి వారు జన సమీకరణకు పోటీ పడడంతో జనం ఈ గట్టు నుంచి వెళ్లాలా.. లేదా, ఆ గట్టూ నుంచి వెళ్లాల్లో ... అన్న సందేహాలతో జనం ఎవరి వెంట వెళ్లాలో తెలియక తలమునకలవుతున్నారు. ఏది ఎమైన వైసీపీలో తలెత్తిన వర్గ పోరు ఆ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాలల్లో వారి వారి బల నిరూపణ చూపుకుంటే ఆ పార్టీ అధిష్టానం నుంచి గుర్తింపుకు పోటీ పడవచ్చు. కానీ స్వచ్ఛందంగా విద్యార్థి సంఘాల జెఏసీ,మేధావులు,యువకులు ఇచ్చిన పిలుపుకు ఈ యువగర్జనలో వర్గ పోరు చూపితే ఈ ప్రభావం సభ సక్సెస్‌పై పడే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**సిబెళగల్,డిసెంబర్2,ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిధిలోని యనగండ్ల గ్రామంలోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన పథకాన్ని,రికార్డులను శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం విజిలెన్స్ అధికారి నాగరాజు యాదవ్ తనిఖీ చేశారు.అనంతరం ఆయన పాఠశాలలో జరుగుతున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎంతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థు ్ధలందరికి మెనూ ప్రకారం అందించాలని ఆయన సూచించారు. పాఠశాలలోని రికార్డులను,పాఠశాలకు సప్లయ్ చేస్తున్నటువంటి గుడ్లు,చిక్కిలను తనిఖీ చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మధ్యాహ్న భోజన పథకను విద్యార్థులకు అందించే విధంగా చూసుకోవాలని హెచ్‌ఎంలకు సూచించారు.మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే వారి పై కఠిన చర్యల తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో జ్యోతి,ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఇదేం ఖర్మ..!



**తుగ్గలి,డిసెంబరు 2,ప్రభాతవార్త :** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుమేరకు పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండలం రాంపల్లి గ్రామంలో పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రానికి ఇదేం కర్మరా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన పోవాలంటే టిడిపికి అండగా నిలబడి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. వైసిపి మూడున్నరేళ్ల పాలనలో నిత్యవసర ధరలు పెరుగుదలతో సామాన్య,మద్యతరగతి ప్రజలు ఇదేమి కర్మ అంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రధానంగా రాజధానుల పేరుతో వైసిపి ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందన్నారు. రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటూ మత్తుకు బానిసవుతున్నారన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. తద్వార రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా టిడిపికి మద్దతు ఇవ్వాలని ఓటు అనే ఆయుధంతో వైసిపి ప్రభుత్వానికి బుద్దిచెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు,తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ హేమాద్రి నాయుడు,బూతు కన్వినర్లు రామనాయుడు,కృష్ణగోపాల్ నాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదిక ఉష్ణోగ్రత తేమ తక్కువతో ఎండు,వేరుతెగులు : ఎడిఎ



శనగ పంటను పరిశీలిస్తున్న ఎడిఎ

**కోవెలకుంట్ల,డిశంబరు 2,ప్రభాతవార్త :** వాతావరణములో వచ్చిన మార్పు దృశ్య భూమిలో తేమ శాతము తక్కువకావడము,అలాగే ఉష్ణోగ్రతలు అదికముగా ఉండటముతో శనగలో ఎండు ,వేరు తెగులు సోకిందని ఎడిఎ నిరంజన్ చెప్పారు. శుక్రవారము వ్యవసాయ సబ్ డివిజన్ పరిదిలోని అల్లూరు గ్రామంలో ఎటితో కలిసి శనగ పంటను పరివీలించారు. ఈసందర్బముగా శనగ పంటలో వెరు తెగులు, ఎండు తెగులు సోకిందని నిర్దరించారు. దీనితో అయన అక్కడి రైతుకలు పలు సలహాలు సూచనలు చెప్పారు. ఎండు వెరుతుగులు నివారించుకోవడము పెద్ద పని కాదని రైతులు దీనిని నివారణకు హెక్సకొనజెల్‌లేదా టెబుకొనజోల్ 400యంయల్ ఒక ్క లీటరు తీసుకుని మొక్క మొదలు బాగము బాగా తడిచే వారకు పిచికారి చేయాలని చెప్పారు.అలాగే అకులపై మచ్చలేర్పడి అకుమాడు తుప్పు తెగులు బూజు తెగులు అవించే అవకాశము ఉందని చెప్పారు.దీఅని నివారణకు హెక్సా కొలజోల్ లేదా ప్రోపిజొనజోల్ 400యంయల్ పురుగు మందుతో పాటు పిచికారి చేయాలని చెప్పారు. అలాగే శనగ పచ్చ పురుగు, పచ్చరబ్బరు పురుగు అశించే అవకాశము ఉందని చెప్పారు. వీటి నివారణకు ఇండాక్సి కార్బ్ 200యంయల్ లేదా రైనాక్సి పిర్ 40యంయల్ ఎకరాకు వాడి పురుగు ఉదృతిని నివారించుకోనవలెనని చెప్పారు.ఎక్కడైతే ఎండు తెగులు వేరు కళ్ల తెగులు ప్రదేశంలో భావిష్టిన్ పొడరు గాని కాపర్క్సీక్లోరైడ్ గాని నీటితో కలిపి తెగులు సోకిన ప్రదేశములో మొక్కల చుట్టూ పోయాలని చెప్పారు. అలాగే ప్రకృతి వ్యవసాయము ద్వారా సాగు చేసిన శనగ పంటను డిపియం నంద్యాల సియన్‌ఎఫ్ నరేంద్రరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం


ముద్దాయిలను చూపుతున్న పోలీసులు

**దేవనకొండ,డిసెంబరు 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో కర్ణాటక అక్రమ మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ భూపాలుడు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ కోట కొండకు చెందిన చెన్నకేశవులు,ముక్కెర వెంకటేశ్వర్లు,చిట్యాల తిప్పయ్య,కృష్ణగిరి మండల ఆగవేలి ఎరుకల పెద్దమద్దిలేటి అనే నలుగురు వ్యక్తులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒరిజినల్ చాయిస్ టెట్రా 288ప్యాకెట్లను అక్రమంగా విక్రయిస్తుండగా దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రాజ్,పోలీసులు దస్తగిరి,మహేష్,ప్రతాప్ పాల్గొన్నారు.

## అన్నదానానికి విరాళం


విరాళం అందిస్తున్న గుమ్మనూరు నారాయణ

**చిప్పగిరి,డిసెంబరు 2,ప్రభాతవార్త :** హాలహర్వి మండలం కొక్కరచేడు గ్రామంలో భవాని మాల వేసుకున్న భక్తులందరు కూడా గ్రామంలో అన్నదానం నిర్వహించాలనే సంకల్పంతో విరాళం కోసం చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణను కలవడం జరిగింది. ఈ సందర్భంగా తనవంతు సహాయం చేయాలని గుమ్మనూరుకు వెళ్లి గుమ్మనూరు నారాయణను అడుగగా వెంటనే ఆయన స్పందించి అన్ని దానముల కన్న అన్నదానం చాలా గొప్పదని వెంటనే వారికి రూ.10వేలు విరాళం అందచేశారు. సహాయం చేయడంలోనూ తృప్తి ఉందని నాకు తోచిన ఈ సహాయం అందించానని అన్నారు. విరాళం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రీ సర్వే ప్రారంభం



**నందికొట్కూరు,నవంబర్ 2,ప్రభాతవార్త:** జగనన్న భూహక్కు మరియు శాశ్వత భూరక్ష (రీసర్వే)లో భాగంగా నందికొట్కూరు మున్సిపాల్టి పరిధిలో డ్రోన్ ప్లై నిర్వహించుటకు అవసరమైన జిపియస్ పాయింట్లను టౌన్ ప్లానింగ్ అధికారి బాలమద్దయ్య, సూపర్‌వైజర్ శివుడునాయక్ మరియు వార్డ్ ప్లానింగ్ సెక్రటరీల ఆధ్వర్యంలో ఏరోడైన్ ఇండియా వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ న్యూఢిల్లీ వారు ఏర్పాటు చేసినట్లుగా టి.పి.ఓ. తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం దాదాపు సంవత్సరం పాటు నిర్విరామంగా కొనసాగుతుందని తద్వారా ప్రజలకు భూ సమస్యలు తొలగి వారికి శాశ్వతభూహక్కు పత్రాలు అందజేయ బడుతాయని టి.పి.ఓ.తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ



**పాణ్యం, డిశంబర్02, ప్రభాతవార్త ;** ప్రముఖ శైవక్షేత్రం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంలో ఆలయ సిబ్బంది అధ్యక్షులు సాదర స్వాగతం పలికి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి అభిషేకాలు, అర్చనలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మంటపంలో ఆయనను పూలమాలలు, శాలువాలు, శేష వస్త్రాలతో ఘనంగా సన్మాని ంచారు. ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సిబ్బంది, స్టాంటన్‌పురం మాజీ సర్పంచ్ మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీస్వామి అమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్02,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా ఈ రోజు లక్షకుంకుమార్చన తరువాత ఈ ఈ ఊయలసేవను జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం,త్రిశతి,ఖడ్గమాల, సహస్ర నామపూజలు,స్వామివారికి సహస్రనామార్చన జరిపించబడింది.చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



## 'కొలిమిగుండ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం : ఎంఎల్ఎ కాటసాని

**కొలిమిగుండ్ల, డిసెంబరు 2, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆగ్రగామిగా నిలుపుతామని, బనగానపల్లె ఎంఎల్ఎ కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నాగవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు అయా గ్రామయాల్లో నెలకొన్న తాగునీరు, విద్యుత్, రోడ్లు, వ్యవసాయం తదితర శాఖలకు సంభందించిన సమస్యలను సభ దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా అయా శాఖలకు చెందిన ప్రగతి నివేదికలను అధికారులు చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. వ్యవసాయం, రెవిన్యూ, అర్‌డబ్లూయుఎస్ అధికారులు అప్రమత్తతో పని చేయాలని సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. తాగునీటి పరిష్కారం కోసం కోట్లాది రూపాయల నిధులతో గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు, నూతన పైప్‌లైన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాటసాని పెర్కొన్నారు. పేరుసోముల పెట్నికోట అర్అండ్‌బి రహదారికి రూ.12కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని, త్వరలోనే నిధులు మంజూరవుతాయని పెర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంట నమోదు పత్రాలను ఎమ్మెల్యే,


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాటసాని రామిరెడ్డి

జడ్పీచైర్మేన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బరాజు, తహశీల్దార్ ధోనీ ఆల్‌ఫ్రైడ్, పశు వైద్యాధికారిణి డా.పద్మావతి, ఏఓ శారదాదేవి, వైస్ ఎంపిపి క్రిష్ణారెడ్డి సర్పంచులు మొలక రాజారెడ్డి, మీర్జాపురం మహేశ్వరరెడ్డి, గుర్రెడ్డి, ఎర్రగుడి కంబగిరిస్వామి, శివ, లక్ష్మీనారాయణ, శివారెడ్డి, ఎంపిటిసిలు, రామక్రిష్ణారెడ్డి, అయా గ్రామాలకు చెందిన సర్పంచులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల క్లస్టర్ మార్పు చేయరాదు:- కొలిమిగుండ్ల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను కోవెలకుంట్ల సిడిపిఓ క్లస్టర్ నుండి ఆళ్లగడ్డ క్లస్టర్‌కు మార్చడానికి ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నారని, క్లస్టర్ మార్పు చేయరాదంటూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఎమ్మెల్యే కాటసానికి వినతిపత్రం సమర్పించారు. ఆళ్లగడ్డకు మార్చితే చాలా దూరం అవుతుందని, తద్వారా అంగన్‌వాడీ సేవలకు అంతరాయం ఏర్పడుతుందని వారు వివరించారు.

## పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి

### -పరిపాలన వికేంద్రీకరణపై దుష్ప్రచారం

### -సీమగర్జన బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపు

**నంద్యాల క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యమని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచ ంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని శోభా ఫంక్షన్‌హాల్‌లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1937 సంవత్సరంలో శ్రీబాగ్ ఒప్పందం జరిగి ఇప్పటికి 80 సంవత్సరాలు గడిగించిదని తెలుగు రాష్ట్రాలు ఏర్పడి 70 సంవత్సరాలు గడిచినా నేటికి రాయలసీమ అభివృద్ధిలో వెనుకబాటు తనం కొనసాగుతుందని అందోళన వ్యక్తం చేశారు. 2014 జూన్ 2న ఆంధ్ర రాష్ట్ర పునర్విభజన జరిగి తరువాత మన ఆంధ్ర రాష్ట్రం హైదరాబాద్‌ను కోల్పోయి తిరిగి రాజధాని అన్నదిలేకుండా పోయిందని అలాంటి అన్యాయం మరోకసారి జరగకూడదనే దృడనిశ్చయంతో పరిపాలన వికేంద్రీకరణ జరగడంతో 26 జిల్లాలతో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమానంగా అభివృద్ధి చెందాలన్నదే అందరి కాంక్ష అని తెలిపారు. అమరావతిలో శాసన రాజధాని, విశాఖపట్నంలో పరిపాలన రాజధాని, కర్నూలు న్యాయరాజధాని ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తు ప్రభుత్వానికి జిఎన్‌రావు కమిటీ నివేదిక ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి వికేంద్రీకరణ ఏకైకమార్గమన్నారు. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ బిసిజి ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని తెలిపారు. నేడు అభివృద్ధి వెనకబాటుతనం ఉన్న రాయలసీమకు హైకోర్టు, సాగునీటి ప్రాజెక్టు పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల ప్రాంత వాసులకు అభివృద్ధి పయనంలో ముందుంటారని స్పష్టం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం పరిపాలన వికేంద్రీకరణపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని రాయలసీమ ప్రజలమైన మనమంతా తిప్పికొట్టాలని కోరారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమ జిల్లాలకు జరగాల్సిన న్యాయం కోసం ప్రతిఒక్కరు కలిసికట్టుగా ఉద్యమించాలని సీమప్రజల గొంతును వినిపిద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 5 తేదిన కర్నూలు నగర నడిబొడ్డున జరిగే సీమగర్జన బహిరంగ సభలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మార్క్‌ఫెడ్‌చైర్మన్ పిపి నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జడ్పీటిసి గోకుల్ కృష్ణారెడ్డి, ఎంపిపి శెట్టి ప్రభాకర్, రాష్ట్ర బెస్తసంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ సిద్దం శివరాం, మాజీ జడ్పిటిసి ప్రహ్లాద్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది రామసుబ్బయ్య, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి - సుస్థిర అభివృద్ధి లక్ష్యాలే ధ్యేయం


అభివృద్ధి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అధికారులు

**నంద్యాల, డిసెంబరు 2, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రతి గ్రామ పంచాయితీలో సుస్థిర అభివృద్ధే లక్ష్యాలను ప్రమాణికంగా తీసుకొని సంపూర్ణ శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ మాస్టర్ ట్రైనర్‌లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీహాల్‌లో 2023-24 సంవత్సరానికి రెండురోజుల శిక్షణాకార్యక్రమాన్ని జిల్లా కలెక్టరుతో పాటు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసరాలైన నీటి సరఫరా, పారిశుద్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజి, వీధి దీపాలు, ఆరోగ్యం, విద్య తదితర కీలకమైన 17 లక్ష్యాలు సాధించే దిశలో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సచివాలయల్లో అన్నిశాఖలకు చెందిన సిబ్బంది ఉన్నారని వారి సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామాల్లోనే 60 నుంచి 70 శాతం మంది ప్రజలు నివాసం ఉంటున్నారని అభివృద్ధి గ్రామాల నుంచే ప్రారంభం కావాలన్నారు. పక్కా ప్రణాళికలు రూపొందించి గ్రామాలు అభివృద్ధి చేయాలని వారు కోరారు. సమావేశంలో జడీ ప్యూ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఓ డా.వెంకటరమణ, డిఇఓ అనురాధ డిఆర్‌డిఎ పిడి శ్రీధర్‌రెడ్డి, ద్వామా పిడి రామచంద్రారెడ్డి, పంచాయితీరాజ్ ఎస్ఇ రాంమోహన్, ఆర్‌డబ్ల్యు ఎస్ఇ మనోహార్, స్త్రీ శిశుసంక్షేమశాఖ పిడి లీలావతి, డిపిఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**ఓర్వకల్, డిశంబర్02, ప్రభాతవార్త ;** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెలే, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్ మండలంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలకేంద్రమైన ఓర్వకల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు రూ.కోటి నాబార్డు నిధులతో అదనపు తరగతి గదులు మరియు మౌలిక వసతుల భవనం ప్రారంభోత్సవం చేపట్టారు. పూడిచెర్ల గ్రామంలో దాదాపు రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాలను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పలువురికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈనెలలో కర్నూలులో జరిగే రాయలసీమ గర్జన మరియు విజయవాడలో జరిగే బీసీ మహాసభ కార్యక్రమాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్ మండల జెడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, ఓర్వకల్ సర్పంచ్ తోట అనూష, ఎపీటీసీ షాకీరున్నిసా, పూడిచెర్ల సర్పంచ్ లలితమ్మ, ఎంపీటీసీ లక్ష్మిదేవి, కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడ్డి, కర్రెన్న, ఎంఆర్ఓ, ఎంపీడీఓ ఆయాశాఖల అధికారులు,పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'టిడిపి'కి అర్జున్‌రెడ్డి 'గుడ్ బై'



### డోన్ నియోజకవర్గ సలహాదారుల కమిటీ సభ్యులు

### కమలాపురం సర్పంచ్‌గా టిడిపిలో ప్రత్యేకగుర్తింపు

**డోన్, డిసెంబరు 2, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీలో కీలకనేత, కమలాపురం సర్పంచ్ పదవితోపాటు డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీలో సభ్యుడైన అర్జున్‌రెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పనున్నట్లు శుక్రవారం సాయంత్రం వార్త గుప్పుమంది. ఈమేరకు గత నెలరోజుల క్రితమే ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజారెడ్డితో విస్తృతమైన చర్చలు జరిగాయని విజయవాడలోని మంత్రి చాంబర్‌కు వెళ్లి జరిపిన మంతానలు ఫలించడంతో అర్జున్‌రెడ్డి చేరిక గత నెలరోజుల క్రితమే ఖరారైందని వైకాపా వర్గాలు తెలుపుతున్నాయి. కాగా ఈనెల 4వతేదీ ఆదివారం డోన్ పట్టణంలోని తన స్వగృహంలో తన సహచరులు, శ్రేయోభిలాషులతో ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి ఇందుకు మంత్రి బుగ్గనను ఆహ్వానించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే కమలాపురంతోపాటు తనకు సంబంధించిన వారికి అందరికీ కూడా ఆదివారం బుగ్గనతో పార్టీలో చేరే కార్యక్రమానికి సంబంధించి హాజరుకావాల్సిందిగా వర్తమానం పంపినట్లు సమాచారం. దీంతో బుగ్గన సమక్షంలో ఆదివారం అర్జున్‌రెడ్డి టిడిపికి గుడ్‌బై చెప్పి వైకాపాలో చేరడమే లాంచనమేనని తెలుస్తోంది.

## నంద్యాల వైద్యులకు అంతర్జాతీయ సదస్సులో ఉత్తమసేవా అవార్డులు


సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ వ్యవస్థ పదార్థాల అధ్యయన సంస్థ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్, ఐపిఎల్ఎ సంస్థల అధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 12వ అంతర్జాతీయ వ్యర్థ పదార్థాల సుస్థిర నిర్వహణ సదస్సులో శుక్రవారం కార్యక్రమంలో ఉత్తమ వైద్యసేవలకు అందించిన ప్రతిష్టాత్మకమైన ఐకాన్ పురస్కారాలలో నంద్యాల కిడ్నిసెంటర్ ద్వారా గత 12 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ప్రముఖ యూరాలజిస్టు డా.భార్గవర్థన్‌రెడ్డికి అత్యుత్తమ వైద్యసేవల పురస్కారం, ప్రముఖ నేత్ర వైద్యులు డా.విజయభాస కర్‌రెడ్డి, డా.ఈశ్వరీ నిర్వహిస్తున్న నయన నేత్ర, దంత అసుపత్రికి ఉత్తమ సేవలు అందించిన అసుప త్రిగా అత్యుత్తన్నత వైద్య నైపుణ్య పురస్కారం ప్రముఖ రెడియాలజి నిపుణులు డా.ఫనిల్‌కుమార్‌కు తిరుపతి అంతర్జాతీయ సదస్సు ముగింపు ఉత్సవంలో అందజేశారు. కార్యక్రమంలో అంతర్జాతీయ వైద్య సంఘం కోశాధికారి, మాజీ జాతీయ ఐఎంఎ అధ్యక్షులు డా.రవి వాన్‌ఖేడ్‌ఖర్, ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ సాదన్‌కుమార్ ఘోస్, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ, పురస్కారాలలో భాగంగా శాలువా, పురస్కార జ్ఞాపిక, ప్రశంసపత్రం, బంగారు పతకం అందించి ఘనంగా సన్మానించారు.

## లైన్స్ క్లబ్ వారిని ప్రశంసించిన ఆర్థిక మంత్రి



**కర్నూలు,క్రైమ్,డిసెంబర్, 02,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో లయన్స్ క్లబ్ ఆధ్వరంలో చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి లయన్స్ క్లబ్ పోర్ట్ రీజినల్ చైర్మన్ రేగపాటి పాండురంగారెడ్డి ని ప్రశంసించి జ్ఞాపకను అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.కర్నూలు జిల్లాలో లైన్స్ క్లబ్ వారి సేవలు గణనీయంగా పెరగాలని వారిని ప్రోత్సహించినట్లు తెలిపారు.ఈ సందర్బంగా లైన్స్ క్లబ్ వారు రాధశ్రీ రచించిన పద్యాల జ్ఞాపకను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అందజేసి వారిని సత్కరించుకున్నట్లు లైన్స్ క్లబ్ వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రాధా శ్రీ కర్నూలు జిల్లా డిసిటివో అమర్నాథ్ రెడ్డి రిటైర్డ్ ఏసిటిఓ సుబ్బరాయుడు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశ్నపత్రం లేదు.. జవాబుపత్రం లేదు...

**ఆదోనిలీగల్, డిశంబర్02, ప్రభాతవార్త ;** ప్రభుత్వం ప్రత్యేకంగా విద్య, వైద్యం వైపు ప్రత్యేక దృష్టి సారిస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ ఈ మధ్య ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభివృద్ధి కాస్త కుంటు పడుతుందన్న నానుడి వినిపిస్తోంది. శుక్రవారం అన్ని పాఠశాలల్లో ప్రతిష్టా త్మకంగా ఫార్మేటివ్ అసైన్‌మెంట్ (ఎఫ్ఏ2) పరీక్షలు ప్రారంభమయ్యాయి. కానీ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రశ్నపత్రం ఇవ్వలేదు. జవాబు రాయడానికి తెల్లపేపర్‌లు ఇవ్వలేదు. పాపం విద్యార్థులు తరగ తిలో ఉన్న నల్లబోర్డుపై ఉన్న ప్రశ్నలను చూసి రాసుకుని మరీ పరీక్షలు రాశారు. గతంలో క్వార్టర్లీ మొదలుకొని ఆఖరి వరకు విద్యార్థులకు అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం ఎమ్మార్సీ భవనంలో నుంచీ ఆయా హెచ్‌ఎంలకు ప్రశ్నాపత్రం వారీగా వాట్సప్‌లకు వస్తే వారు దానిని జిరాక్స్ చేసి తరగతికి ఒకటి చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఆ ప్రశ్నాపత్రాన్ని ఉపాధ్యాయులు నల్లబోర్డుపై రాయడం గమనార్హం. పేపర్‌లు కూడా విద్యార్థులకు సరఫరా చేయలేదు. అసౌకర్యాల నడుమ ఎఫ్ఏ2 పరీక్షలు రాయడం శోచనీయంగా ఉంది. రానురాను రాజ గుర్రం గాడిదగా మారినట్లు విద్యావ్యవస్థ కూడా నిర్వీర్యంగా మారుతోంది.

**– హెచ్‌ఎం వివరణ :** ఈ విషయంపై మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎంను వివరణ కోరగా ప్రభుత్వం ఎలా చెబితే అలాగే చేస్తామని చేతులెత్తేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. వేచి చూడాల్సిందే.....

## "ఇదేంఖర్మ మన రాష్ట్రానికి"

**కర్నూలు క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు అదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా 20వ వార్డు ధనలక్ష్మీ నగర్‌లో నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు వివరిస్తు మాజీ ఎమ్మెల్యే, పాణ్యం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గౌరుచరితారెడ్డి, నంద్యాల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డిలు సాగారు. అనంతరం ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అకెపోగు వెంకటస్వామి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, వాణిజ్య విభాగల అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు యస్ ఫిరోజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గంగాధర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కేతురు మధు, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్‌గౌడ్, ఎన్వి రామకృష్ణ, బిసి సెల్ నాయకులు రాంబాబు, వెంకటేష్, అర్బన్‌వార్డు ఇన్‌చార్జీలు శ్రీనివాసరావు, బాబు రాజు, పియు మాదన్న, బివి చంద్ర, రాఘవేంద్రరెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి, జయన్న, విజయ్ యాదవ్, అనిల్,చరణ్, రజక నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రయాణ కష్టాలు


ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తున్న విద్యార్థులు

**కౌతాళం, డిశంబర్02, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళం నుంచి హాల్వికి వెళ్లే బస్సు సర్వీసులు తక్కువగా ఉండడంతో విద్యార్థులకు ప్రయాణ కష్టాలు మొదలయ్యాయి. బస్సులో ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తూ విద్యార్థులు వేలాడుతూ ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు కూర్చోడానికి సీటు లేక సమయానికి బస్సు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తే ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌టీసీ అధికారులు స్పందించి విద్యార్థులకు బస్సు సర్వీసులను పెంచాలని, పాఠశాలలు, కళాశాలల సమయానికి సర్వీసులు నడిచేలా చూడాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఎయిర్‌పోర్టును తనిఖీ చేసిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్



**ఓర్వకల్, డిశంబర్02, ప్రభాతవార్త ;** ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎయిర్ పోర్టును శుక్రవారం ఎయిర్‌పోర్టును తనిఖీ చేసిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ బి.వెంకటరామిరెడ్డి తనిఖీ చేశారు. కర్నూలు ఎయిర్‌పోర్టును తనిఖీ చేసి అక్కడ పనిచేస్తున్న ఎస్‌పీఎఫ్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. వారి బాగోగుల గురించి అడిగి తెలుసన్నారు. ఈయన వెంట ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, ఎస్‌పీ ఎఫ్ ఇన్‌స్పెక్టర్ వి.క్రిష్ణయ్య,ఎస్ఐలు ఎం.శివశంకర్, ఎ.రామకృష్ణ, పాల్గొన్నారు.

## అటల్ టింకరింగ్ ల్యాబ్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**పత్తికొండ,డిసెంబరు 2, ప్రభాతవార్త :** పట్టణం లోని ఏపి మోడల్ స్కూల్‌లో శుక్రవారం అటల్ టింకరింగ్ ల్యాబ్‌ని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రేష్మ కౌసర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అం దిస్తున్న సౌకర్యాలని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండ ఇష్టపడి చదవాలన్నారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,వైసిపి నాయకులు శ్రీరంగడు,పిఎ మల్లికార్జునరెడ్డి,కారం నాగరాజు,మోహన్‌కృష్ణ,లలిత హోటల్ రామచంద్ర,ఉపాధ్యాయ వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్ నాయక్,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం : తిక్కారెడ్డి



**మంత్రాలయం,డిసెంబర్ 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.శుక్రవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో టిడిపి పార్టీ రాష్ట్రస్థాయి ఆదేశాల మేరకు రాష్ట్రానికి ఇదేంఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.పాతూరులో ఉన్న ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రజలు రాజధానిగా అమరావతే ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.నిత్యవసర సరుకుల పెరుగుదల,వంటగ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నట్లు ప్రజలు తిక్కారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబునాయుడు దృష్టికి తెలియజేస్తామని తిక్కారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత నాయకులు దివాకర్‌రెడ్డి,మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,వ్యాసప్పస్వామి, మాధవరం కృష్ణమోహన్‌రెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి,విజయరామిరెడ్డి,ఎంపిటిసి నక్కి వెంకటేష్,వట్టెప్ప నరసింహులు,యోబు తదితరులు పాల్గొన్నారు.

## 'నాపరాయి పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం దీక్ష- బీసీ'


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి

**కొలిమిగుండ్ల, డిసెంబరు 2, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ప్రధాన జీవనాధారమైన నాపరాయి పరిశ్రమ సమస్యలను పరిష్కరించి, పరిశ్రమను ఆదుకోవాలన్న డిమాండ్‌తో మండలంలోని బందార్లపల్లె చెక్‌పోస్టు వద్ద నిరసన దీక్ష చేపట్టనవున్నట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి పెర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో నాపరాయి పరిశ్రమ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన దీక్షకు అనుమతించాలని పోలీసులను కోరడం జరిగిందని, అయితే పోలీసులు 4న కాకుండా మరో తేదీకి మార్చుకోవాలని సూచించారని ఆయన తెలిపారు. త్వరలోనే తేదీని ప్రకటించి, దీక్ష చేపడతామని అన్నారు. రాయల్టీ ధర పెంపు, డెడ్‌రెంట్ పెంపు, డిపాజిట్, తదితర నాపరాయి కి సంభంధించిన అనేక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం దీక్ష చేయడానికి స్థల పరిశీలన కోసం బందార్లపల్లె చెక్‌పోస్టు వద్ద స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, విఆర్.లక్ష్మీరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డి, అంబటి జయలక్ష్మీరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు పెట్నికోట హుసేన్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, నంద్యాల ప్రసాదు, కామిని క్రిష్ణరంగారెడ్డి, బాస్కరరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, బందార్లపల్లె వద్దె కేశవ, కమ్మవారిపల్లె రాందాస్, ఇటిక్యాల శివారెడ్డి పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీమగర్జన కారణంగా పరీక్షల్లో మార్పులు

**కర్నూలు విద్య, డిసెంబరు 2, ప్రభాతవార్త:** రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఏ ఆనందరావు అదేశాల మేరకు విశ్వవిద్యాలయం పరిధిలో 05-12-2022 నుంచి జరగాల్సిన పిజి బిపి ఇడి, డి పి ఇడి, ఎం పి ఇడి సెకండ్ సెమిస్టర్ పరీక్షలను రాయలసీమ గర్జన కార్యక్రమం కారణంగా 07-12-2022న జరపనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. మార్పుచేసిన సమయాలు అయా కళాశాలలకు పంపినట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించగలరని యూనివర్శిటి అధికారులు తెలిపారు.